RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 155 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 12 అక్టోబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

## ఐకానిక్ బిల్డింగ్‌గా టీ స్క్వేర్

- ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి
- ఏఐ హబ్,టీ స్క్వేర్ పైన సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- టీ స్క్వేర్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి
- పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్

టీ స్క్వేర్ భవనం అనేది ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దీనికి సంబంధించి నవంబర్ నెల చివరి నుంచి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ఈరోజు(శనివారం, అక్టోబర్ 11వ తేదీ) ఐసీసీలో ఏఐ హబ్ టీ స్క్వేర్ పై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రి శ్రీధర్‌బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజేఐఐసీ ఎండీ శశాంక, - మిగతా3లో



## వరంగల్, నల్గొండలో ఇంక్యుబేషన్ కేంద్రాలు

- 'టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
- 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- తెలంగాణ ను ఫార్మా,ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను - మిగతా3లో

## 'నేనెప్పుడూ అలా అనలేదు'

మీడియాపై డీకే శివకుమార్ సీరియస్


నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు

కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు

కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు

## వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు

- రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం
- రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంది
- రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం!



- గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నాం
- రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యం
- మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తాం.. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు"

## బనకచర్ల డీపీఆర్ అప్రైజల్‌పై సీఎం ఎందుకు స్పందించడం లేదు?

- 463 టీఎంసీలు నీళ్లు గోదావరి నుండి కృష్ణా నదికి ఆంధ్రప్రదేశ్ మళ్లిస్తుంది
- మేము ఆల్మట్టిలో 112 టీఎంసీలు ఆపుకుంటామని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది.
- ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది
- నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది.
- మన దేశంలో సెంట్రల్ వాటర్ కమిషన్ నిబంధనలు, రాజ్యాంగం పరంగా వరద జలాల మీద డీపీఆర్ అప్రైజల్ జరగదు



హైదరాబాద్

బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించడం లేదు..? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల డీపీఆర్ అప్రైజల్‌పై సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని హరీశ్‌రావు నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్ టెక్నో ఎకనమిక్ అప్రైజల్ ప్రాసెస్ కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ లేఖ రాశారు. 20 రోజుల కింద సీఆర్ పాటిల్ ఈ లేఖ రాసినా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు - మిగతా3లో



## అరట్టై వాడండి..

- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్
- వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా
- వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది?
- కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి.. వాటిని ఉపయోగించొచ్చు!

## ఎలా ముందుకెళ్దాం.. ఏం చేద్దాం!

- ఈ నెల 15న కేబినెట్ భేటీ..
- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవోలను హైకోర్టు రద్దు చేసింది.
- 50శాతం రిజర్వేషన్ల పరిమితిని పాటించాలని, పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచన
- ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై చర్చించడానికి వేయడానికి ఈ నెల 15న కేబినెట్ సమావేశం
- స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధాన చర్చ
- హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్న కేబినెట్



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి స్పెషల్ జీవోలు తీసుకొచ్చి ఎన్నికలకు సిద్ధమైంది. అటు ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతా ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిన వేళ హైకోర్టు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. రిజర్వేషన్లను నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం ఏ విధంగా ముందుగా సాగుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 15న తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కోర్టులో పోరాడేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని నిర్ణయించింది. కాగా పాత విధానంలో - మిగతా3లో

# ఫేక్ కరెన్సీ పై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

**ఎస్పీ రాజేష్ చంద్ర**


**కామారెడ్డి,అక్టోబర్11(సూర్యరేఖ)** ఫేక్ కరెన్సీ పై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను అరెస్టు చేసినట్టు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. శనివారం రాత్రి పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ 23న వైన్స్లో పనిచేసే అఖిల్ అనే వ్యక్తి వైన్స్లో ఉండగా ఓ వ్యక్తి వచ్చి రెండు నకిలీ 500 నోట్లను ఇచ్చి మద్యం తీసుకెళ్లాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన సిద్ధగౌడ్ అనే వ్యక్తి దొంగ నోట్లు ఇచ్చి మద్యం,బిస్కెట్ లేనట్టు గుర్తించి వివరించారు. అయితే ఫేస్ బుక్ యాడ్ ద్వారా అందులో ఉన్న నెంబర్ కి ఫోన్ చేసినట్టు తెలిపాడు. పశ్చిమబెంగాల్ కి చెందిన సౌరవ్ డే అనే వ్యక్తి సిద్ధ గౌడ్ కి ఫేస్బుక్లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి అతనికి కాంటాక్ట్ అయ్యాడు ఫేక్ కరెన్సీ కావాలని అడిగితే 5000, 10000 నకిలీ నోట్లు పంపిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. సెప్టెంబర్ 18న కొరియర్ ద్వారా 18నకిలీ నోట్లు పంపించాడు. అందులో నుంచి రెండు నోట్లు తీసుకెళ్లి మద్యం కొనుగోలు చేసినట్టు తెలిపాడు. సిసిఎస్ బృందం వెస్ట్ బెంగాల్ కి వెళ్లి సెప్టెంబర్ 27న సర్వ్ డేను అరెస్టు చేసి విచారించగా హరినారాయణ భగత్ అనే వ్యక్తితో కలిసి నకిలీ నోట్లను బీహార్ కి చెందిన రషీద్ నుంచి కొరియా ద్వారా తెప్పించుకొని కస్టమర్లకు సరఫరా చేస్తున్నట్టు ఒప్పుకున్నాడు. సరౌ డే హరినారాయణ భగత్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు అనంతరం బీహార్ వెళ్ళిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో రసీదును పట్టుకున్నట్లు తెలిపారు రషీద్ ఎం.ఎస్.పి చదువుకున్నాడని అతనికి కాలర్ కెమికల్ మిక్సింగ్ పై అవగాహన ఉండడంతో నకిలీ నోట్ల తయారీతో డబ్బులు



సంపాదించాలన్న ప్లాన్ చేసుకున్నాడు. చత్తీస్గఢ్ కు చెందిన నండూలాల్ జాన్దీర్ చట్టారం వెస్ట్ బెంగాల్ కు చెందిన సౌరవ్ డే హరినారాయణ భగత్ పండిత్ శరత్ ఉత్తరప్రదేశ్ చెందిన కరెన్సీ కాట్నీ లకంకుమార్ డ్యూటీ దివాకర్ చౌదరి సత్యదేవ్ యాదవ్ మహారాష్ట్రకు చెందిన శివశర్మ ప్రమోద్ కత్రీలు ఒక గ్రూపుగా ఏర్పడి కరెన్సీ తయారు చేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్టుగానే నందు లాల్ జాంగ్ డే చట్టారం రసీదులు కలిసి విక్రమ్ గంజిలో వివిధ షాపులలో కరెన్సీ తయారుకి కావలసిన కంప్యూటర్ కలర్స్ ఇంకు ప్రింటర్స్ కట్టర్స్ లామినేటర్స్ ఓనర్స్ కలర్ ప్రింటర్ ఇతర సామాగ్రిని కొనుగోలు చేశారు అనంతరం 500,200,100,50 ఇరవై రూపాయల నకిలీ నోట్లను వన్ టూ రేషియో ద్వారా ఆర్డర్ తీసుకొని ఫేస్బుక్ ద్వారా పరిచయం అయిన కస్టమర్ల నుంచి వివిధ నెంబర్ల స్కానర్లకు డబ్బులు పంపించుకొని కొరియర్ ద్వారా ఫేక్ కరెన్సీని పంపిస్తున్నట్లు గుర్తించారు ఇందులో రషీద్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాడని సోషల్ మీడియా ద్వారా ఏర్పాటు చేసుకున్న ఏజెంట్లకు ఒకటి సున్నా ఐదు రేషియో ప్రకారం డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ముఠా 2024లో 2 లక్షల పదివేల నోట్లను సరఫరా చేసిందని ఎస్పీ వెల్లడించారు. ఆర్డర్ తీసుకున్న హైదరాబాద్ వ్యక్తి వద్ద 6000,63000 లభించాయని ఇంకా 37 వేల ఇతర వాటికి ఖర్చయినట్లు తెలిపాడని వివరించారు తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి మూడు కోట్లకు ఆర్డర్ పెట్టారన్నారు. అతనిని అరెస్టు చేశామని అతని తండ్రి పరారీలో ఉన్నట్లు తెలిపారు. తాము చేపట్టిన ఆపరేషన్కు ఇతర రాష్ట్రాల పోలీసులు పూర్తిగా తమకు సహకరించాలని తెలిపారు. పదిహేను రోజులు ఎనిమిది బృందాలు 900 కిలోమీటర్లు ఆపరేషన్ చేసిందని ఆయన పేర్కొన్నారు. బీహార్ లో జరిగిన ఆపరేషన్ డేంజర్ గా సాగిందని కోల్కత్తాలో జనవాసాల మధ్య నిందితులను పట్టుకోవడం కష్టతరంగా మారిందని యూపీ,మహారాష్ట్రలో డేకాయ్ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. సెంట్రల్ రైల్వే తమకు పూర్తి సహకరించిన అని తెలిపారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు వివిధ రాష్ట్రాల్లో అక్కడి పోలీసులు కొందరిని అరెస్టు చేసి రిమాండ్కు చేశారని వాళ్ళను తాము కష్టానికి కోరి విచారణ చేపడతామని తెలిపారు. నకిలీ నోట్ల సరఫరా రాష్ట్రాల మధ్యన సాగిందా ఇతర దేశాలకు సరఫరా అనే ప్రశ్నకు దానిపై దృష్టి పెట్టలేదని అన్నారు. ఈ విషయం తదుపరి విచారణలో తేలుతుందని తెలిపారు. ముఠాలో 12 మంది ఉన్నారని అందులో రషీద్ కరెన్సీ కాట్నీ దివాకర్ చౌదరి సత్యదేవ్ యాదవ్ సరోడే హరి నారాయణ భగత్ సిద్దా గౌడ్ కృతిక రాజులను అరెస్టు చేసి ఇరిమానులకు తరలించడం జరుగుతుందని మరొక నలుగురు నందులాల్ జంగేడే చట్టారం పండిత్ శివశర్మలు పదారిలో ఉన్నారని త్వరలో వారిని పట్టుకుంటామని అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసిన అఖిల్ను ఎస్పీ శాలువాతో సత్కరించి నగదు బహుమతి అందజేశారు. ఆపరేషన్ ఫేక్ కరెన్సీ ముఠాలో పాల్గొన్న పోలీసులు సిబ్బందికి నగదు ప్రోత్సకం అందజేసి అభినందించారు. కలకత్తా ఆపరేషన్లో స్వయంగా పాల్గొన్నారు.

# వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు

**న్యూఢిల్లీ:** రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ. 13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. యూపీఏ పదేళ్లలో రూ. 5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు



ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు.

వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు

దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు.

వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

# చైనాపై అదనంగా 100 శాతం సుంకాలు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాల బాంబు పేల్చారు. చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ టారిఫ్‌లు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే చైనాపై 30శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. వాణిజ్యంపై చైనా అసాధారంగా దూకుడుగా వ్యవహరిస్తోందంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. "చైనా తయారీ వస్తువులు ఏ దేశం నుంచి దిగుమతి అయినా.. చైనా ఏ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేసినా వాటికి ఈ సుంకాలు వర్తిస్తాయి" అని అమెరికా అధ్యక్షుడు తన పోస్ట్‌లో వెల్లడించారు. ఇది అన్ని దేశాలను ప్రభావితం చేస్తుందని, ఇందులో ఎలాంటి మినహాయింపు ఉండబోదని తెలిపారు. నవంబరు 1 నుంచి లేదా ముందుగానే ఈ టారిఫ్‌లు అమల్లోకి రావచ్చన్నారు. చైనా తీసుకునే తదుపరి చర్యలను బట్టి దీనిపై యూఎస్ నిర్ణయం ఉంటుందన్నారు. అలాగే, క్రిటికల్ సాఫ్ట్‌వేర్‌ను ఇతర దేశాలతో పంచుకోవడంపై నియంత్రణ విధిస్తున్నట్లు వివరించారు. అమెరికా తయారుచేసే దాదాపు ప్రతి ఉత్పత్తి పైనా భారీగా ఎగుమతి ఆంక్షలు విధించాలని చైనా యోచిస్తోందనే నివేదికల ఆధారంగా తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమెరికాకు అరుదైన ఖనిజాలు ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆగ్రహం



వ్యక్తంచేసిన ట్రంప్.. భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగారు. ఇది జరిగిన కొన్ని గంటలకే ట్రంప్ సుంకాల ప్రకటన చేయడం గమనార్హం. ఇక, గతంలోనూ అమెరికా- చైనాల మధ్య వాణిజ్యయుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో ట్రేడ్ డీల్‌కు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ.. అది ఓ కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.

## బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం..!

బీహార్లో అసెంబ్లీ ఎన్నికల జోరు ఊపందుకుంది. దాంతో పార్టీల మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఈ క్రమంలో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బీహార్ ఎన్నికల్లో ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌లో చేరడం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఒంటరిగా తమ బలాన్ని నిరూపించుకోవాలని ఎంఐఎ నిర్ణయించింది. ఈ పరిణామం బీహార్ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నామని ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తామని, మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు" అని ఆయన అన్నారు. పొత్తు కోసం తాను ఆర్జేడీ అధినేతలు లాలూప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌లకు లేఖ రాసినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు. దాంతో 100 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించామని అన్నారు. కొన్ని భావసారూప్యత కలిగిన పార్టీలతో మూడో ఫ్రంట్ ఏర్పాటు విషయమై చర్చిస్తున్నామని, మరికొన్ని రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు. కాగా 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఏకంగా ఐదు స్థానాల్లో గెలిచింది. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరడంతో ప్రస్తుతం అఖ్తరుల్ ఇమాన్ మాత్రమే పార్టీ ఏకైక శాసనసభ్యుడిగా ఉన్నారు. బీహార్‌లో 17 శాతానికి పైగా ఉన్న ముస్లిం జనాభానే లక్ష్యంగా చేసుకుని ఎంఐఎం తమ వ్యూహాలకు పదునుపెడుతోంది. ఇటీవల పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సీమాంచల్ ప్రాంతంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఆయా స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎంఐఎం పోటీతో సెక్యులర్ ఓట్లు చీలి బీజేపీకి లాభం చేకూరుతుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాగా తమ పార్టీ ఏ కూటమికి 'బీ-టీమ్' కాదని ఎంఐఎం నేతలు స్పష్టం చేస్తున్నారు.

## అరట్టై వాడండి..

నేటికాలంలో వాట్సప్ గురించి తెలియని వారంటూ ఉండరు. ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో ఈ ఫీచర్ తప్పనిసరి గా ఉంటుంది. ఇక కొందరు అయితే తెల్లవారింది మొదలు పడుకునే వరకు వాట్సాప్ చాట్ లో మునిగి తేలుతుంటారు. అయితే



ఇటీవల విదేశీ వస్తువులను, ఫీచర్లను వాడవద్దు అనే నినాదం పెరిగింది. ఈ క్రమంలోనే వాట్సప్‌కు పోటీగా స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అరట్టై' వచ్చింది. ప్రస్తుతం దీని పేరు నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ అరట్టై గురించి ప్రస్తావన వచ్చింది. మరి..ఏ సందర్భంలో వచ్చింది, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దానిపై శనివారం సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. సోషల్ మీడియాలో ఉన్నట్టుండి ఇలా అకౌంట్లను నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని కోరాడు. దీనిపై న్యాయస్థానం కూడా ఒకింత అసహనం వ్యక్తంచేసింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది? అని ప్రశ్నించింది. పిటిషనర్ ఓ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నాడని, వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారని, ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిచ్చాడు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయని, వాటిని ఉపయోగించొచ్చు కదా..! అని ప్రశ్నించింది. ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అరట్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండని సూచించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది. సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు కంగుతిన్న పిటిషనర్.. కోర్టు అనుమతితో తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నాడు.ఽ

## 'నేనెప్పుడూ అలా అనలేదు'

**బెంగళూరు:** కర్ణాటకలో ముఖ్య మంత్రి మార్పు అంశం మళ్లీ తెర మీదకు వచ్చింది. ఈ ఏడాది చివరి నాటికి ఆ మార్పు తథ్యమంటూ అక్కడి మీడియా చానెల్స్ వరుసబెట్టి కథనాలు ఇస్తున్నాయి. ఈ క్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరిట కొన్ని కథనాలు వెలువడు తున్నాయి. దీంతో కన్నడ మీడియాపై



ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు. కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు. కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు అని వ్యాఖ్యానించారాయన. ఈ క్రమంలో.. కొన్ని మీడియా సంస్థలు తన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రసారం చేస్తున్నాయని, అలా అసత్య ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తానేం సీఎం పదవికి ఆశపడడం లేదని మరోసారి స్పష్టం చేసిన డీకే.. తాను రాజకీయాల కోసం కాదని, ప్రజల సేవ కోసం పని చేస్తున్నానని అన్నారు. ఈ నేపథ్యంలో.. ఈ అంశంపై మరోసారి తనను సంప్రదిస్తే మీడియాకు సహకరించబోనని స్పష్టం చేశారు. బెంగళూరులో లాల్‌బాగ్ వద్ద శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

## బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు బెదిరింపులు.. దీదీపై 'ఈసీ' సీరియస్!

అవినీతి ఆరోపణల పేరిట.. పశ్చిమ బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మనోజ్ అగర్వాల్‌ను సీఎం మమతా బెనర్జీ బెదిరించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిం చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో కావాలని 'ఈసీ' అడిగినట్లు జాతీయ




మీడియాలో కథనం వచ్చింది. బెంగాల్ సీఈవో మనోజ్ అగర్వాల్ తన హద్దులను దాటితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలను బయటపెడతానని మమతా బెనర్జీ ఇటీవల ఓ సమావేశంలో వ్యాఖ్యానించినట్లు సమాచారం. అదేవిధంగా రాష్ట్ర అధికారులను కూడా ఆయన బెదిరిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఆరోపించారు. 2011లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి.. ఓ సీఈవోపై దీదీ ఈ స్థాయిలో ఆరోపణలు చేయడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యల క్లిప్పింగ్, దాని అనువాద ప్రతిని అందజేయాలని సీఈవో కార్యాలయానికి ఈసీ సూచనలు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం వచ్చింది. మమతా వ్యాఖ్యలను ఖండిస్తూ అంతకుముందు ప్రతిపక్ష నేత సువేందు అధికారి నేతృత్వంలో భాజపా ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి ఓ లేఖ సమర్పించారు. సీఈవోను బెదిరించినందుకు సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు.

# పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆసుపత్రులు

ఇరుకు గల్లీల్లో,బహుళ అంతస్తుల భవనాల్లో యథేచ్ఛగా ఏర్పాటు..
రోగుల ప్రాణాలతో చెలగాటం..
ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలకు అవకాశం శూన్యం..
ప్రభుత్వ నిబంధనలు గాలికి..
వైద్యరంగంతో సంబంధం లేని వారూ నిర్వాహకులే..
ఎటు చూసినా డయాగ్నస్టిక్ సెంటర్లు,ఎక్స్‌రే యూనిట్లు..
రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహణ..
పట్టించుకోని వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు..









చేగుంట మండలంలో ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.గల్లీకో ఆస్పత్రి ఏర్పాటవుతోంది.ఇరుకిరుకు భవనాల్లో యథేచ్ఛగా ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే చర్యలు చేపట్టే అవకాశమే కనిపించడం లేదు. మొత్తంగా ఆస్పత్రి యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.రోగుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేలు వసూలు చేస్తున్నాయి.ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లించి తమ జోలికి రాకుండా చూసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

**చేగుంట,అక్టోబర్ 11(సూర్యరేఖ)** చేగుంట మండలంలో ప్రైవేటు ఆస్పత్రులు విచ్చలవిడిగా ఏర్పాటవుతున్నాయి. రోడ్లుకు ఇరువైపులనే కాకుండా గల్లీల్లో సైతం కొలువుదీరుతున్నాయి. కొత్త ఆస్పత్రుల్లో ఎక్కువ భాగం ఇరుకైన ప్రదేశాల్లో,చిన్న చిన్న భవనాల్లో ఏర్పాటు చేస్తున్నారు.ఆస్పత్రుల నిర్వహణకు అగ్నిమాపక శాఖ నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) తప్పకుండా ఉండాలి.సంబంధిత శాఖ అధికారుల ఆమోదం సైతం ఉండాలి.కానీ వీటిలో సంబంధిత శాఖల నుంచి ఎలాంటి ఎన్‌వోసీలు పొందకుండానే దర్జాగా నడుపుతున్నారు.ఆస్పత్రి ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి సైతం క్లియరెన్స్ ఉండాలి.పోలీసు శాఖ నుంచి సైతం అనుమతి పొంది ఉండాలి.కానీ ఇవేవీ ఉండడం లేదు. ఏదైనా ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే కనీసం ఫైరింజన్ వచ్చే అవకాశం లేదు.ఇతర రక్షణ చర్యలు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు.

**ఆస్పత్రి ఏర్పాటుకు మార్గదర్శకాలు..**

ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధనల ప్రకారం ప్రైవేటు ఆస్పత్రి ఏర్పాటుకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.ఇందుకు గాను 5 నుంచి 20 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.750,అదే 50 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.7500,100 పడకల ఆస్పత్రికి రూ.10వేలు,101 నుంచి 200 పడకల ఆస్పత్రికి రూ.15000, 200ల పైన ఏర్పాటు చేసి పడకలకు రూ.35000 డీడీ తీసి కట్టాల్సి ఉంటుంది.200 పడకల ఆస్పత్రిలో మల్టీస్పెషాలిటీ ఉండాలి.నిపుణులైన వైద్యులుండాలి.అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి.ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి.

**నిబంధనలు గాలికి..**

ఆస్పత్రులను ప్రజలు నివసించే నివాసాలకు దూరంగా,అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి.గాలి,వెలుతురు ధారాళంగా వచ్చే గదులు,అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకురావడానికి,లేదా ఇతర ఆస్పత్రులకు తరలించడానికి విశాలమైన రోడ్లు కలిగిన చోట వీటిని నిర్మించాలి.అగ్నిప్రమాదాలు జరగకుండా అన్ని రక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేయాలి.ఒక వేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సకాలంలో,సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు,అలాగే మంటలను ఆర్పేందుకు ఫైర్ ఇంజన్ సులువుగా లోపలికి వచ్చే మార్గం,ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి.కానీ ఇవేవీ లేకుండానే నిర్వహిస్తున్నారు.రద్దీ ప్రాంతంలో, ప్రధాన రోడ్ల పక్కన, కాలనీల్లో 300 చదరపు అడుగుల స్థలం దొరికితే చాలు..అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆస్పత్రులను తెరుస్తున్నారు. భవనాలు అద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చుకొని ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఆస్పత్రులను ప్రజల నివాసాల మధ్య ఏర్పాటు చేస్తుండడంతో దాని చుట్టు పక్కల నివసించే ప్రజలకు లేని రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది.

**పేరుకే స్పెషలిస్టులు..**

కొత్తగా ఏర్పాటవుతున్న ఆస్పత్రుల్లో ఆయా జబ్బులకు చికిత్స అందించడానికి నిపుణులైన ఫలానా డాక్టర్లు ఉన్నారంటూ బోర్డులు తగిలిస్తున్నారు.అది పేరుకే ఏర్పాటు చేస్తున్నారు కానీ అందులో ఎవరూ ఉండరు.అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనప్పుడు మాత్రం స్పెషలిస్టులను రప్పించి వారితో చికిత్స చేయిస్తున్నారు.స్పెషలిస్టులు అందుబాటులో లేనప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటు విషయంలో మరో విచిత్రమేమిటంటే..వైద్య వృత్తిలో లేనివారు సైతం పెట్టుబడులు పెట్టి కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారు.తమకు అనుకూలమైన ఎంబీబీఎస్ డాక్టర్ల పేర్లు చూపి వారి పేరు మీద ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు.వీటిని రిజిస్టర్ కూడా చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**రోడ్లపైన జీవ వ్యర్థాలు..**

ప్రైవేట్ ఆస్పత్రుల్లోని బయోవ్యర్థాలను పారవేసే విషయంలో సైతం వాటి నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.రోగుల చికిత్సలో వాడిన సిరంజీలు,ఇంజక్షన్ బుడ్లు,బ్యాండేజీలను బయట నిర్లక్ష్యంగా పారేస్తున్నారు.పలు ప్రైవేట్ ఆస్పత్రులు,నర్సింగ్ హోంలు బయో వ్యర్థాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో నింపి బయట పెడితే ఆ ప్లాస్టిక్ బ్యాగులను గ్రామ పంచాయతీ చెత్త ట్రాక్టర్ పారిశుధ్య సిబ్బంది సాధారణ చెత్తతో కలిపి చెత్త ట్రాక్టర్ లో తీసుకువెళ్లి డంపింగ్ యార్డుల్లో వదిలేస్తున్నారు.సాధారణంగా ఆస్పత్రి వ్యర్థాలను పారవేయడానికి బయోవేస్టేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి.వీటిని సేకరించేందుకు ప్రత్యేకంగా ఉన్న సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలి.అవి ప్రత్యేక వాహనాల్లో బయోవ్యర్థాలను సేకరించి అత్యధిక ఉష్ణోగ్రత వద్ద దహనం చేస్తాయి.ఈ బయో వ్యర్థాలను దహనం చేయడానికి ఆస్పత్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తాయి.ఈ ఫీజును తప్పించుకోవడానికి ప్రైవేటు ఆస్పత్రులు జీవ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్నాయి.

**నామమాత్రంగా కమిటీ..**

ప్రైవేటు ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి కమిటీ ఉన్నా లేనట్లే అనే చందంగా ఉంది.కలెక్టర్ చైర్మన్‌గా,డీఎంహెచ్‌వో కన్వీనర్‌గా, సీపీ అదనపు కలెక్టర్,ఐఎంఏ సభ్యులుగా ఉండే ఈ కమిటీ ప్రైవేటు ఆస్పత్రుల తీరుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరిగినప్పుడు మాత్రమే ఈ కమిటీ స్పందిస్తోంది.తూతూ మంత్రంగా విచారణ జరుపుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవార్చు కోవాలి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత**




**పెద్దపల్లి** : విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక క్రమశిక్షణ అలవరుచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకో వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. అంతర్జా తీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. టెక్నాలజీ ని అందిపుచ్చుకొని మంచి చెడు తెలుసుకోవాలని, మహిళలపై సమాజంలో జరుగుతున్న అ న్యాయాలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. టీచర్లకు, తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు స్నేహపూర్వక సంబందాలు ఉండాలని బ్యాడ్ టచ్, గుడచ్ లపై ప్రతి ఒక్కరు తెలుసుకొని వారితో చర్చించాలన్నారు. స్త్రీలు కరాటే, మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సాదించి ఎవరికి వారు స్వీయ నియంత్రణ టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం జడ్జి స్వప్నారాణి మాట్లాడుతూ మొక్కుబడిగా కాకుండా తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా చదివి రాష్ట్రానికి, దేశానికి గర్వపడేలా పేరు ప్రఖ్యాతులు సాధించాలని తెలిపారు. సైబర్ క్రైం మోసాలు, డ్రగ్స్ తో జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్ లో మహిళల పాత్ర, దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము దేశ సేవలో మహిళల పాత్రలను గుర్తు చేసి ఉత్సాహం నింపారు. అనంత రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి విద్యార్థులు స్వయంగా గీసిన ఆమె రూపాన్ని జ్ఞాపికగా అందించడంతో జడ్జి సంతోషం తో పిల్లలను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఐకానిక్ బిల్డింగ్‌గా టీ స్క్వేర్

-మొదటిపేజీ తరువాయి

టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటి సెక్రటరీ భవేష్ మిశ్రా , ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'టీ స్క్వేర్ నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. టీ స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలి. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో భవనాలను పరిశీలించాలి. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఏఐ హబ్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలిలిఅని సూచించారు.

## బనకచర్ల డీపీఆర్ అప్రైజల్‌పై సీఎం ఎందుకు స్పందించడం లేదు..?

-మొదటిపేజీ తరువాయి




స్పందించలేదు. మన దేశంలో సెంట్రల్ వాటర్ కమిషన్ నిబంధనలు, రాజ్యాంగం పరంగా వరద జలాల మీద డీపీఆర్ అప్రైజల్ జరగదు. కానీ ఏపీ ప్రభుత్వం ఈ వరద జలాల మీద బనకచర్ల డీపీఆర్ అప్రైజల్ సబ్మిట్ చేసింది.. దీనిపై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి లేఖ రాశారు. మరి రేవంత్ రెడ్డి వరద జలాల మీద డీపీఆర్ అప్రైజల్ సాధ్యం కాదని నిలదీయాలి.. కానీ దీనిపై ఇప్పటి వరకు స్పందించలేదు అని హరీష్ రావు నిలదీశారు. 463 టీఎంసీలు నీళ్లు గోదావరి నుండి కృష్ణా నదికి ఆంధ్రప్రదేశ్ మళ్లిస్తుంది.. మేము ఆల్మట్టిలో 112 టీఎంసీలు ఆపుకుంటామని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. మీరు అనుమతిస్తే మేము కృష్ణా నది నీళ్లు ఆపుకుంటానని చెప్తున్నాడు.. దీని వల్ల తెలంగాణ నష్టపోతుంది. కింద గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పోలవరంని జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించినప్పుడు కుడి కాలువ కెపాసిటీ 11,500 క్యూసెక్కులు. ఇప్పుడు కుడి కాలువ కెపాసిటీని 23,000 క్యూసెక్కులు అని అంతకంత పెంచారు. జాతీయ ప్రాజెక్ట్ అని హోదా ఇచ్చాక కెపాసిటీని పెంచి కాలువ తవ్వుతుంటే బీజేపీ పార్టీ ఎలా అనుమతినిచ్చింది. గతంలో కుడి కాలువ కెపాసిటీని 11,500 నుండి 18,000 పెంచినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ప్రశ్నిస్తే పనులు ఆగిపోయాయి. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కెపాసిటీ 23,000కు పెరిగినా ఎవరు అడ్డుకోలేదు, బిల్లులు రిలీజ్ అయ్యాయని హరీశ్‌రావు తెలిపారు.

## ఎలా ముందుకెళ్దాం.. ఏం చేద్దాం!

-మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికలకు అడ్డంకులేవీ లేవని హైకోర్టు తెలిపింది. ఓపెన్ కేటగిరీలో స్థానిక ఎన్నికలు జరుపుకోవచ్చని చెప్పింది. ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోవడం లేదన్న న్యాయస్థానం.. రిజర్వేషన్ల50శాతం పరిమితిని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోజీవోలు 9, 41, 42 అమలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా పాత విధానంలో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 25శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి.

## సమస్య ఎవరికి చెప్పుకోవాలో..? ఇంతకీ గ్రామాలను పట్టించుకునేవారెవరు..?




గ్రామాలు బాగుండాలంటే ప్రజల సమస్యలను వినేందుకు, వాటిని తీర్చేందుకు గ్రామపంచాయతీ పాలక వర్గం ఉండాలి. ఇంతకీ పాలకవర్గమే లేకుంటే మరి తమ గోడు వెళ్లబోసుకునేది ఎవరికి..? ఇదీ ప్రస్తుతం తెలంగాణలోని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెలలు గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా.. ? తమ ఊళ్లకు కొత్త పాలకవర్గం ఎప్పుడొస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కుటుంబానికి పెద్ద దిక్కు లేని మాదిరిగా సర్పంచులు లేక గ్రామపంచాయతీలు బిక్కు బిక్కుమంటున్నాయి. గ్రామాలలో గొడవలు జరిగితే న్యాయం కోసం ఎవరి వద్దకు వెళ్లాలో తెలియక ప్రజలు అల్లల్లాడిపోతున్నారు. ఇక గ్రామాలలో అభివృద్ధి పనులు జరగక, చెత్త ఎత్తే నాధుడే లేక గ్రామాలు కన్నీరు పెడుతున్నాయి. ఈ పాపం ఎవరిది ఎవరి స్వార్థాల కోసం గ్రామాలను దివాళా తీస్తున్నారు. గత పాలనలో గ్రామానికి సర్పంచులు, వార్డు మెంబర్లు ఉంటూ గ్రామాలను కంటికి రెప్పలా చూసుకున్నారు. కానీ నేడు గ్రామాలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. గ్రామాలలో నీటి సమస్య, పారిశుధ్య సమస్య రాజ్యమేలుతున్నా ఎవరిని అడగాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామస్తులు బాధను దిగమింగుకుంటున్నారు.

**కల తప్పిన పండుగలు, ఉత్సవాలు..**

గ్రామాల్లో సర్పంచులు లేక కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాలలో పండుగలు, ఉత్సవాలు జరపాల్సి వచ్చినప్పుడు గ్రామ సర్పంచ్ గ్రామానికి పెద్దగా ముందు నిలబడి అన్ని తానేనంటూ ప్రజలకు సూచనలు చేస్తూ కార్యక్రమాలను దిగ్విజయం చేసేవాడు. కానీ ప్రస్తుతం సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు లేక గ్రామాలలోని పండుగలు, ఉత్సవాలు కల తప్పాయి. నోటిఫికేషన్ పడింది కదా ఇక గ్రామాలకు సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు వస్తారులే అని మురిసిన గ్రామస్తులకు రిజర్వేషన్ అనే పిడుగు పడింది. కోర్టు తీర్పుతో ఎన్నికలు వాయిదా పడగా, దిక్కుతోచని స్థితిలోకి గ్రామాలు వెళ్లాయి. కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్య నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయని రాజకీయవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఎన్నికలు జరుపుతారా..? లేక గ్రామాలకు సర్పంచులు లేక చరిత్రలో నిలిచిపోతారా..? అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ





ప్రధాని నరేంద్రమోడీ

**రాజేంద్రనగర్,అక్టోబర్11(సూర్యరేఖ)** దేశంలోని రైతుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అక్టోబర్ 11న నాస్ కాంప్లెక్స్ న్యూఢిల్లీలోని పలు కార్యక్రమాలు ప్రారంబించారు.వ్యవసాయ,అనుబంధ రంగాలకు చెందిన రైతులతో,ఎఫ్‌పీఓ ప్రతినిధులతో ముచ్చటించారు.తదుపరి ప్రధానమంత్రి ధనదాన్య కృషి యోజన,పప్పుధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించడానికి ప్రణాళికను ప్రారంభించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన సుమారు వెయ్యికిపైగా ప్రాజెక్టులనుజాతికి అంకితం చేశారు.పలువురికి ప్రశంసాపత్రాలు అందించారు. తరువాత మోడీ భారత రైతాంగాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.రైతుల క్షేమం కోసం చేపడుతున్న పథకాల గురించి వివరించారు.ఈ పథకాల ద్వారా రైతు ఆదాయం పెరగడమే కాక దేశ ఉత్పత్తి పెరగడమే కాక రానున్న కాలంలో ప్రపంచ దేశాలకు కూడా సమగ్ర ఆహారం ఉత్పత్తులు సమకూర్చువచ్చున్నారు.దేశ పురోగతికి ఈ రోజు ఒక మేలు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ భగీరథ చౌదరి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ వరి పరిశోధన సంస్థలోని ఆడిటోరియంలో ప్రదర్శించారు. సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు వరిలో యాజమాన్య పద్దతులు నూతన వంగడాలు ప్రకృతి వ్యవసాయం మట్టి పరీక్షలపై అవగాహన కల్పించారు.అంతేకాక వరి అనుబంధ సంస్థలు కూడా వారి ప్రాంతాల్లో ఉద్యోగులు రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రబీ,వరి వంగడాలను యాజమాన్య పద్ధతుల బ్రోచర్ రైతులకు సమకూర్చారు. శాస్త్రవేత్తలు ఐఐఆర్ఆర్ అధిపతి డాక్టర్ మహేంద్ర కుమార్ డాక్టర్ అంతుల్ వారిస్, డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం






**సింగరేణిలో లభించిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ రకం ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్.. ప్రారంభించిన సీఎండీ ఎన్ బలరామ్,బిర్లా సైన్స్ సెంటర్ ఛైర్ పర్సన్ నిర్మల బిర్లా**

**మందమర్రి,అక్టోబరు11(సూర్యరేఖ)**సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ జి.పి.బిర్లా పురావస్తు,ఖగోళ వైజ్ఞానిక సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... నాలుగేళ్ల క్రితం రామగుండం-1ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్టు గనిలో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు,దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని పేర్కొన్నారు.ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని చరిత్ర పూర్వయుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు,విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని బలరామ్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నాయని, ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ,భూగోళ పరిశోధనలు,ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో,విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె మృత్యుంజయ రెడ్డి మాట్లాడుతూ...ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనావాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునః ప్రతిష్టించామనీ దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామని తెలియజేశారు.

**నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయంటే....**

రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6000 సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

# కమలం కామ్...



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 13న నోటిఫికేషన్ వెలువడుతుంది. కానీ? బీజేపీ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. అసలా విషయంలో ఒక క్లారిటీ ఉందో లేదో కూడా బయటికి తెలియడం లేదు. అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నాయకులతో కమిటీ వేసి అభిప్రాయ సేకరణ కూడా చేసింది పార్టీ రాష్ట్ర నాయకత్వం. ఈ క్రమంలో? త్వరలోనే ముగ్గురు పేర్లతో రాష్ట్ర ఎన్నికల కమిటీ కేంద్ర పార్టీకి లిస్ట్ పంపబోతోందట. మరోవైపు ఈసారిపార్టీ టిక్కెట్ ఆశిస్తున్న వాళ్ళ లిస్ట్ చాంతాడంత ఉంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. జూబ్లీహిల్స్ కమలం టిక్కెట్ ఆశిస్తున్న వారిలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఉన్నారు. వాళ్ళలో కొందరైతే గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేస్‌లో అరడజన్‌కు పైగా మహిళా నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన జూటూరు కీర్తి రెడ్డి ఈసారి నాకో ఛాన్స్ అంటున్నారట. అందుకు తగ్గట్టే? ఆమె నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిరుగుతున్నారు కూడా. బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ వీరపనేని పద్మ కూడా సీటు ట్రయల్స్‌లో ఉన్నారు. తనకు సామాజికవర్గం కలిసి వస్తుందని నమ్మకంగా ఉన్నారట ఆమె.ఇక మరో మహిళా నేత ఆకుల విజయ కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేసుకుంటున్నట్టు సమాచారం. పార్టీకి చెందిన కొందరు పెద్ద నేతలతో కూడా రికమండ్ చేయించుకుంటున్నారట ఆమె. ఆ నేతలు అభిప్రాయ సేకరణ కమిటీ ముందు తమ మనసులో మాట చెప్పేసినట్టు తెలుస్తోంది. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీచేసి ఓడిపోయిన మాధవీలత కూడా టికెట్ రేస్‌లోకి వచ్చేశారట. ఆమె తనకున్న పరిచయాలతో ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి పార్టీ శ్రేణులు. రీసెంట్‌గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిశారు జయసుధ. దీంతో ఆమె పేరు కూడా జూబ్లీ హిల్స్ అభ్యర్థిగా తెరపైకి వచ్చింది.ఇక బండారు దత్తాత్రేయ కూతురు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ లక్ష్మి పేరు కూడా వినిపిస్తోంది. విజయలక్ష్మి పేరు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ వినిపించింది? సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక సీట్ నుండి ఆమె పోటీ చేయవచ్చన్న ప్రచారం జరిగినా? సాధ్యపడలేదు. ఇక గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి కూడా పార్టీ అడిగితే? పోటీకి సిద్ధమని అంటున్నారట. ఈ రకంగా జూబ్లీహిల్స్ కోసం తెంలగాణ బీజేపీలో మహిళా నేతలు మేమంటే మేమంటూ పోటీలు పడుతున్నారు. ఎవరికంటే ఏం తక్కువ కాదంటూ? సీరియస్ ట్రల్స్‌లో ఉన్నారట. దీంతో పార్టీ అధిష్టానం ఎవరివైపు మొగ్గుకతుందన్న ఉత్కంఠ పెరుగుతోంది.

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్ రావు సత్కరించిన ప్రభు పూజారి



**నాంపల్లి,అక్టోబర్11(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎన్.గౌతమ్ రావు బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి ప్రభు పూజారి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ..భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ పటిష్ట పరచడానికి డాక్టర్ ఎన్.గౌతమ్ రావు అడుగు జాడల్లో నడుస్తామన్నారు.

## బిజెపి అధ్యక్షుడు మధుకర్ చనిపోవడం బాధాకరం..



**ఆదిలాబాద్ జిల్లా,అక్టోబర్11 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలానికి చెందిన బిజెపి అధ్యక్షుడు చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని జన్నారం మండల బిజెపి నాయకులు తెలిపారు. మధుకర్ చనిపోవడానికి ఇతర పార్టీ నాయకులే కారణమన్న ఆరోపణలు వినిపిస్తుండడంతో వారు ఎంతటి వారైనా వదిలి పెట్టకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బిజెపి కార్యక్రమంలో బిజెపి పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు గోలి చందు,అజ్మీర బద్రీనాయక్,రాజునాయక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బీసి రిజర్వేషన్ల కోసం బంద్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తనకు తెలియజేశారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.బీజేపీ నేతలను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైకోర్టు స్టేకు నిరసనగా, అలాగే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని అన్నారు. 22 బీసీ సంఘాలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హైకోర్టు స్టే విధించడం సరికాదని ఆయన అభిప్రాయ పడ్డారు. తమ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. వ్యవస్థల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ బంద్ అని స్పష్టం చేశారు. బీసీలను చిన్నచూపు చూస్తున్నారని, అందుకే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.

## రేవంత్ పులి కాదు పిల్లి...

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. "ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. "ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?" అని ఆయన ప్రశ్నించారు.తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. "నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా? పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావు" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు.

## నగరానికి.. స్పెయిన్ ప్రెస్టో..

**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా దుస్తులు, యాక్సెసరీస్ సంరక్షణలో అగ్రగామిగా పేరుపొందిన ప్రెస్లో ఇండియా తొలిసారిగా హైదరాబాద్లో ఆడుగుపెట్టింది. బంజారాహిల్స్ లో నూతనం గా ఏర్పాటు చేసిన స్టోర్లతో తెలంగాణాలో ప్రెస్టో సేవలు అందుబాటులోకి వచ్చాయి. పర్యావరణహిత సేవలందించడం ప్రెస్టో ఇండియా ప్రత్యేకత, మృదువైన క్లీనింగ్ విధానాలతో అత్యాధునిక పరికరాలను ఉపయోగించడం

# మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి





బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్

**రామాయంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై ఎంఐఎం అనుభంద సంస్థ మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ చేసిన వాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు.శనివారం ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల ఐదో తేదీన ఏడుపాయలలో ఇరు వ్యాపార కుటుంబాల మధ్యలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఒక వ్యక్తి మరణించారని,మరణించిన మహబూబ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఎంఐఎం అనుబంధ సంస్థ మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసారని దుయ్యాబట్టారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేను పొగుడుతూ బిజెపి ఎంపీపై విషం కక్కుతూ ఎంపీగా రఘునందన్ రావు గెలిచిన తర్వాతనే మతకల్లోలాలు మెదక్ లో హెచ్చు మీరాయని అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నామ్మన్నారు.బిజెపి మండల శాఖ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ...మతసామరస్యంతో ఉన్న పల్లెలపైన ముస్లిం ఆర్గనైజేషన్ తమ విషపు పడగా విప్పడం జరిగిందని,బాధిత కుటుంబాన్ని పరామర్శించడం తప్పులేదనీ,ఆముసుగులో బిజెపి నాయకులపై ఈ రకమైన వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా మతకల్లోలాలను పల్లెటూర్లలో కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని వారు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ఈ వ్యాఖ్యలపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. హిందూ ధర్మం సనాతన ధర్మం ఇలవేల్పు వనదుర్గా మాత సన్నిధిలో ఇకమీదట ఇతర మతాలకు సంబంధించిన వ్యక్తులు,సంస్థలు గాని ఎట్టి పరిస్థితుల్లో వ్యాపార సంబంధిత కార్యకలాపాలు జరగకుండా నిషేధించాలని ఎండోమెంట్ శాఖకు బిజెపి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెమోరాండం జేయడం జరిగిందన్నారు.అతి త్వరలో ఈవిషయంపై స్పందించి అన్యమతస్తులను ఏడుపాయల నుండి పంపించకపోతే హిందూ సంఘాలు,బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు. అనంతరం జరిగే పరిణామాలకు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి,మెదక్ జిల్లా నాయకులు పాపన్నపేట మండల కమిటీ నాయకులు కొల్చారం మండల కమిటీ నాయకులు,పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,అక్టోబర్11(సూర్యరేఖ)** ఉప్పల్ లోని హెచ్ఎండిఏ బగాయత్ లో బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ఉప్పల్ కార్పొరేటర్, మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఆర్ ఏ.స్క్వేర్ స్పోర్ట్స్ హబ్ నిర్వాహకులు మామిండ్ల రవితేజ ముదిరాజ్,ఈగ అభినయ్ ముదిరాజ్ చింద్ర బోయిన ఆశిష్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన మైదాన ప్రారంభోత్సవానికి రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మామిళ్ళ శ్రీశైలం ముదిరాజ్ అరటికాయల వెంకటేష్ ముదిరాజ్,ఈగ సంతోష్ ముదిరాజ్ బొమ్మల సుధాకర్ నాయపు వెంకటేష్ లింగంపల్లి రామకృష్ణ,ఈగ అంజయ్య, తుమ్మల దేవిరెడ్డి,సల్ల ప్రభాకర్,అలుగుల అనీల్ కుమార్ బోడిగే మల్లేష్ బడుగుల ఉపేందర్ మోహన్ నాయక్ చింతకింది శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి,చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ మోడల్ వైకుంఠధామాన్ని అతి త్వరలో అందుబాటులోకి తెస్తాం





ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైకుంఠధామాన్ని డిసెంబర్ లోపు పూర్తి చేస్తాం..
కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

**ఉప్పల్,అక్టోబర్11(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లో రూ.3 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ వైకుంఠధామం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శనివారం పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్, డి.ఈ. వెన్నెలగౌడ్ ఏ.ఈ.రాధికలతో మాట్లాడుతూ...
కాంట్రాక్టర్ తో పనులను త్వరత గతిన పూర్తి చేయించాలని,బర్నింగ్ ప్లాట్ ఫామ్,బాత్ రూమ్ లు, దింపుడు గళ్ళం,పూజా మందిరం శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని,ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైకుంఠధామానికి ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.వైకుంఠ దామం చుట్టుపక్కల బాగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,మాస శేఖర్,చేర్యాల శ్రీనివాస్ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## 53 రోజులుగా ఏకధాటిగా పారుతున్న మల్కాచెరువు మత్తడి..



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని మల్క చెరువు మత్తడి కొన్ని సంవత్సరాలుగా భారీ వర్షాలు కురిసే రెండు,మూడు వారాలు పారేది.అలాంటిది ఈసారి మల్కా చెరువు మత్తడి అలుగు 53 రోజులుగా ఏకధాటిగా పారుతుంది.ఇలా జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈసారి దీపావళి వరకు అలుగు పారుతుందని రైతులు అంచనా వేస్తున్నారు.ఈ యాసంగి పంటలు సమృద్ధిగా పండుతాయని సంతోషాన్ని వ్యక్తం పరుస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, బియ్యం అందజేత..



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన కొమ్మాట ఎల్లం రెండు రోజుల క్రితం మేడ్చల్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు చల్మెటి భాగ్యలక్ష్మి నరేందర్,బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు సిద్ధిరాంరెడ్డి,గరుగుల సుధాకర్ మేకలరమేష్ జాల పోచయ్య,కొమ్మాట బాగులు,కొమ్మాట ఇంద్రసేన,కోమట అమర్ విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కాంటారెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)**మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏరోళ్ల శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య,అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతి రెడ్డి,వారి స్వగృహం చిన్నకోడూరు మండలం గంగపూర్ గ్రామానికి చేరుకుని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నందికంటి శ్రీధర్, ముషీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నగేష్ ముదిరాజ్,కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయినాథుని సన్నిధిలో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,అక్టోబర్11(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పుట్టినరోజును షిరిడి సాయినాథుని సన్నిధిలో కుటుంబంతో నిరాడంబరంగా జరుపుకున్నారు.సుమారు 10 సంవత్సరాలు నాచారం డివిజన్ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు సాయినాథునికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.నాచారం డివిజన్ ప్రజలంతా ఎల్లకాలం సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,చిటిపోలు శ్రీనివాస్,డాక్టర్ సరితా శ్రీనివాస్ సాయిదేవ్ సాహితీ,చిటిపోలు అనికేత్ నారాయణ పాల్గొన్నారు.

# ఏట మధుకర్ ఆత్మహత్య కారకులను అరెస్ట్ చేయాలి





**ఎస్ఐ ను సస్పెండ్ చేయాలి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్..**

**బెల్లంపల్లి,అక్టోబర్11(సూర్యరేఖ)** భారతీయ జనతాపార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఎమాజి డిమాండ్ చేశారు.ఈ నెల 10వ తేదిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ కుమార్,గాలి మధు మరియు ఇతర నాయకులు మధుకర్,ను రాజకీయంగా దెబ్బ తీయడానికి తప్పుడు కేసు నమోదు చేయించి వేధింపులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ కుమార్ స్థానిక ఎస్ఐ కోటేశ్వర్ ద్వారా వేధింపులకు గురి చేశారని అన్నారు.వారి వేధింపుల వల్లనే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. శనివారం నీల్వాయిలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎంఎల్ఏ హరిష్బాబు మాజీ ఎంపి వెంకటేష్ నేత,ఎంపి కంటెస్టెంట్ గోమస శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు మున్నారాజ సిసోడియా దుర్గం అశోక్, ఎల్లయ్య రామన్న యాదవ్ పులగం తిరుపతి, అరుణ్,అశోక్ వర్ధన్ శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టాలి

**సింగరేణి,యాజమాన్యానికి అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి..**

**బెల్లంపల్లి,అక్టోబర్ 11(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ గోడను ఆనుకొని ఉన్న సౌత్ క్రాస్ కట్ ఘని భూమిని దేవుడి పేరుతో కబ్జా చేయడం సరైనది కాదని,అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ,కాంగ్రెస్, టిడిపి బీఆర్ఎస్ సిపిఐ(ఎంఎల్)రెడ్ స్టార్ తదితర పార్టీల ప్రతినిధులు భూమి వద్దకు చేరుకొని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సింది గా, కబ్జాదారుల నుంచి రక్షించేందుకు వెంటనే చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది. మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు మాట్లాడుతూ...“పద్మశాలి భవన్ ట్రస్ట్ సభ్యులు సింగరేణి భూమిలోకి రెండు గేట్లు తెరిచి భూకబ్జాకు పాల్పడుతున్నారు.ఈ భూమిని కబ్జా కాకుండా సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలి.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ భూమిని ఉపయోగించాలని అన్నారు. సిపిఐ ఏఐటీయుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ...సింగరేణి ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా కబ్జా చేయడానికి ప్రయత్నించడం ఖండనీయం.ఈ భూమిని కబ్జా కాకుండా అఖిలపక్షంగా నిరోధించేందుకు పోరాటం చేస్తాం..బెల్లంపల్లిలో 12 గనులు నడిచాయి,అందులో కేవలం 50 శాతం బొగ్గు మాత్రమే తీయబడింది.మిగిలిన బొగ్గును తీయడానికి ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం శ్రావణపల్లి అండర్‌గ్రౌండ్ మైన్ మరియు ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించాలి అన్నారు.మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు మాట్లాడుతూ...పది సంవత్సరాల క్రితం సింగరేణి సూపర్ బజార్ దగ్గర ఏర్పడిన గొయ్యి నుంచి వచ్చిన నీరు కాలనీ ఇళ్లలోకి చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగించింది. అలాంటి ప్రమాదకరమైన భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలనే ఆలోచన దురదృష్టకరం. ఇది ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్య” అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు మనిరాంసింగ్ మాట్లాడుతూ...ఈ భూమి అబాండెడ్ మైన్ ప్రాంతం కాబట్టి ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. సింగరేణి యాజమాన్యం ఈ భూమిని చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి కబ్జాదారుల నుంచి రక్షించాలని తెలిపారు.సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగర్ల శంకర్ మాట్లాడుతూ...పద్మశాలి సంఘం పేరుతో గుడి కట్టి,దాని వెనుక ట్రస్ట్ పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మించి వ్యాపార దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ భూమిని పేద ప్రజలకు పంచాలి అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ...పద్మశాలి భవన్ ట్రస్ట్ సభ్యులు ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అఖిలపక్షం ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తుంది” అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరామ్ మాట్లాడుతూ...అఖిలపక్షం తరఫున సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నాం.. పద్మశాలి భవన్ నుండి ఈ భూమిలోకి వేసిన గేట్లను వెంటనే మూసివేయాలి మూయనట్లయితే మేమే మూసేస్తాం” అని హెచ్చరించారు. 31వ వార్డు బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ. “అన్ని పార్టీలు కలిసి కబ్జాకు వ్యతిరేకంగా రావడం సంతోషకరం.ఈ భూమి సింగరేణి ఆధీనంలోకి తీసుకొని పేద ప్రజలకు ఇవ్వాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్,టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండ చంద్ర మాణిక్యం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,టిడిపి నాయకులు బి. మల్లయ్య కాంగ్రెస్ పట్టణ జనరల్ సెక్రటరీ ఆడెపు మహేష్ అఖిలపక్ష నాయకులు గోలేటి రాయలింగు, శనిగరపు రాజేందర్, జంజిరాల మనోహర్ కుమ్మరి శంకర్ ప్రదీప్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వాగ్దానాల పేరుతో పెట్టుబడి మోసాలు, ప్రజలు జాగ్రత్త

**బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కిరణ్ కుమార్**

**బెల్లంపల్లి,అక్టోబర్11(సూర్యరేఖ)**బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మీడియా,మ్యాట్రిమోనియల్ సైట్లలో మోసగాళ్లు ఎన్ఆర్ఐలు లేదా వ్యాపారులుగా నటిస్తూ నమ్మకం సంపాదించి, పెట్టుబడుల పేరుతో డబ్బులు తీసుకుని మాయమవుతున్నారని తెలిపారు.ఇటీవల తెలంగాణలో ఒక వ్యక్తి రూ.7.7 కోట్లు కోల్పోయిన ఉదాహరణ ఉందని పేర్కొన్నారు.ఎస్సై కిరణ్ కుమార్ సూచనలు నిర్ధారించని ప్రొఫైళ్ళను నమ్మవద్దు వివరాలను స్వయంగా ధృవీకరించుకోండి. భావోద్వేగాలకు లోనై పెట్టుబడులు పెట్టవద్దు,బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు. నిజమైన భాగస్వాములు డబ్బు అడగరు. మోసపోయినట్లయితే లేదా అనుమానం ఉన్నప్పుడు వెంటనే జాతీయ సైబర్ నేర సహాయ కేంద్రం 1930కు ఫోన్ చేయాలని ఎస్సై కిరణ్ కుమార్ సూచించారు.జాగ్రత్తగా ఉండండి మోసాలకు గురి కాకండి అని తెలిపారు.




## నూతన మండలం ఏర్పడి 9 వసంతాలు పూర్తి..

**9 సంవత్సరాలు గడుస్తున్న అప్పటి తీపి జ్ఞాపకం..**



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)**నూతన మండలం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తుంది.నూతన మండలం ఏర్పడిన 9 సంవత్సరాల క్రితం తాహసిల్దార్ కార్యాలయాన్ని అప్పటి కలెక్టర్ భారతి హొళీ కేరి,ఎస్పీ చందన దీప్తి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.నిజాంపేట మండలం ఆవిర్భవించి 9 వసంతాలు అవుతున్న నేపథ్యంలో మండల ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అప్పటి మాజీ ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి జడ్పిటిసి బిజ్జా విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ బజార్ తిరుమలగౌడ్ ఉన్నారు.

## సామాజిక సేవ కార్యకర్త ఓం ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ బిరుదు



**నాగల్ గిద్ద,అక్టోబర్11(సూర్యరేఖ)** ఊట్పల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త ఓం ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ బిరుదును యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటేష కు అందజేశారు.ఊట్పల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త ఓం ప్రకాష్ కు పాండిచ్చేరి.లోని గ్లోబల్ హ్యూమన్.ఫేస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం వైస్ ఛాన్సలర్ వెంకటేశం చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ బిరుదును అందజేశారు.ఈ సందర్భంగా ఓం ప్రకాష్ గత పది సంవత్సరాల నుండి సామాజిక సేవ కార్యక్రమాలతోపాటు రక్తదాన శిబిరాలు కార్యక్రమాలను చురుకుగా ఏర్పాటు చేస్తున్నాడు దీంతో బిరుదు దక్కింది.

## వలస కార్మికుడు కావలి యాదప్ప కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి..

**సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి**



**నారాయణపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మహారాష్ట్ర ముంబాయిలో సుభాష్ నగర్ దగ్గర భవన నిర్మాణ పనులలో పనిచేస్తూ ఈ నెల8న సాయం త్రం నాలుగు గంటల సమయంలో 16వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మరణించిన వలస కార్మికుడి కావాలియాదప్ప కుటుంబంను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బండమీది బాల్ రామ్ డిమాండ్ చేశారు.శనివారం నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామానికి మృతదేహం తెచ్చిన సందర్భంగా శనివారం సిపి ఎంనాయకులు మృతునికుటుంబంను సందర్శించి మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.వలస కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనివల్ల చాలామంది వలసలలో చనిపోయిన కుటుంబాలు అనాథ కుటుంబాలుగా మారుతున్న దుస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.ముంబైలో నాకా యూనియన్ నాయకులు నర్సింహ,భీషప్ప,మోహన్ తదితరులు ఆందోళన చేసి బిల్డర్ నుండి మృతిడి కుటుంబంకు రూ.10 లక్షలు ఇప్పించారన్నారు.నిరుపేద వలస కార్మికుడు కావలి యాదప్ప కుటుంబమును ప్రభుత్వం ఆదు కోవాలని,నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పందించాలని కోరారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా నేతలు గుండెగారి దస్తప్ప,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప,గొల్ల మల్లే ష్,చుక్క గోవిందు సుదర్శన్ సీత తదితరులు ఉన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుల అరెస్టు

**100 గ్రాముల గంజాయి స్వాధీనం**




**మందమర్రి,అక్టోబర్11(సూర్యరేఖ)** నిషేధిత 100 గ్రాముల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన పట్టణంలో శనివారం చోటు చేసుకుంది.పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ..ముగ్గురు యువకులు కాగజ్ నగర్ నుండి గంజాయిని అక్రమంగా తీసుకువస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా హోండా డియో స్కూటీ (టిజి19ఏ3932) పై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా వాహనాన్ని తనిఖీ చేయగా 100 గ్రాముల ఎండిన గంజాయి లభించిందని గంజాయిని స్వాధీనం చేసుకుని గంజాయిని తరలిస్తున్న పొన్నారం గ్రామానికి చెందిన ఏల్పుల వర్శిత్,అదిలపేటకు చెందిన వేల్పుల రాహుల్,నస్పూర్ కు చెందిన ఐత మనిదీప్ లను అరెస్ట్ చేశామని తెలిపారు.నిందితులు కాగజ్ నగర్ కి చెందిన వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి,ఈ ప్రాంతంలో అమ్మడానికి,వారి వ్యక్తిగత వినియోగానికి తీసుకొస్తుండగా పట్టుకున్నామన్నారు.సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వీరు ఈ నేరాలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారని వివరించారు.కాగా గంజాయి నిందితులను చాక చక్యంగా పట్టుకున్న పట్టణ ఎస్ఐ రాజశేఖర్,హెడ్ కానిస్టేబుళ్ల రాము,రాజేశ్వరరావు,సయ్యద్ మహమ్మద్ లను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించారు.

## పత్తిపంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సీపీఎం డిమాండ్**



**నారాయణపేట,అక్టోబర్11(సూర్య రేఖ):** దామరగిద్ద మండల పరిధిలోని దా మరగిద్ద శివారులో గల రైతుల పొ లాలను శనివారం సిపిఎం బృందం పరిశీలించింది.ఇటీవల కాలంలో పత్తి పంట వైరస్ సోకి నష్టపోవడం వల్ల,ఆశించిన పంట రాకపోవడం తో పెట్టిన పెట్టుబడి,చేతికి అందని పరిస్థితిలో ఉందని రైతులు సిపిఎం బృందానికి తెలిపారు.ఎకరానికి రూ.20 నుండి రూ.25 వేల పెట్టుబడి అయినప్పటికీ పంటపూత,కా త దశలో అధిక వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి,ఆశించిన పంట చేతికి రావడం కష్టమైందని అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకు లు గోపాల్ మాట్లాడుతూ..పంట చే తికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడం వల్ల,రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వంవ్యవసా య అధికారులతో పత్తి పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరి శీలన చేసి పంట నష్టం అంచనా వేసి,ఎకరానికి రూ.30 వేల రూపాయల పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే రైతులను కూడ గట్టుకుని ఆందోళ న చేయపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,నాయకులు నరసింహ,కనకప్ప,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉంటాం..


**ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి భరోసానిచ్చిన ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,అక్టోబర్11(సూర్యరేఖ)** పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ కుమారుడు అశోక్ కి సెంట్రింగ్ పని చేస్తుండగా వేలికి గాయమై ఇన్ఫెక్షన్ కావడంతో ఒక కాలును ఉస్మానియా ఆసుపత్రిలో పూర్తిగా తొలగించారు.దీంతో విషయం తెలుసుకున్న ఆయన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ...పేదల కష్టాల్లో తమ వంతుగా అండగా ఉంటామన్నారు. బాధితునికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిల సహకారంతో వారికి చేయూత నందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి నరసింహ,నామాల రాము,సునీల్,సింహాద్రి,అశోక్ కుమార్,పూజారి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు







**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్**

**మంచిర్యాల,అక్టోబర్11(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి,మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి. ఎ.భాస్కర్,జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్ న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి,మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు రూ.81 కోట్ల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని,కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.పోక్సో,ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం,40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి,పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు శివ్వారం మొసళ్ళ అభయారణ్యం సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి.,ఎస్.టి. కోర్టు వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి



చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.మితిమీరిన స్వార్థం,స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని తెలిపారు.శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ధన్ -ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ.కె.అరుణ.**

**నారాయణపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** ప్రధాన మంత్రి ధన్-ధాన్యకృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ.కె.అరుణ అన్నారు. పీ.ఎం.ధన్-ధాన్య కృషి యోజన పథకం,పప్పు ధాన్యాల మిషన్ ను భారత ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా శనివారం ప్రారంభించారు.జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నారాయణపేట మండలం,జాజాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎంపీ డీకే అరుణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ట్రైనీ కలెక్ట ర్ ప్రణయ్ కుమార్,నోడల్ అధికారి సాయిబాబా,జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ...పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ఎంతో గొప్ప కార్య క్రమం అని, దేశంలోని 100 జిల్లాలను ఎంచుకోగా అందులో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభపరిణామం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలుగు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మూడు జిల్లాలు నాగర్ కర్నూల్,గద్వాల నారాయణపేట ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన ఈ పథకం ఆరేళ్ల పాటుకొనసాగుతుందని,ఈ పథకం కింద ప్రతి ఏటా రూ.960 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆమె తెలిపారు. వ్యవసాయ సామర్థ్యం సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఉత్పాదకత ఆర్థికాభివృద్ధి పరంగా వెనుక బడిన అనేక జిల్లాల్లో ఈ సవాళ్లు స్పష్టంగా కని పిస్తున్నాయని,ఈ అంతరాలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి,భారత ప్రభుత్వం2025 కేంద్ర బడ్జెట్‌లో “పిఎంధన్ ధాన్య కృషి యోజన (పిఎండిడి కే వై)”కింద 100 ఆకాంక్షాత్మక వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించిందని అందులో భాగంగానే నారాయణపేట జిల్లాను ఆపథకం కింద ఎంపిక చేయడం జరిగిందని



ఆమె చెప్పారు.ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం విజయంతో ప్రేరణ పొంది నప్రభుత్వం,రాష్ట్రాల భాగస్వా మ్యంతో,ప్రస్తుత పథకాలు,ప్రత్యేక చర్యలను కలిపి ‘ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన’ను చేపడు తుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి,ప్రభుత్వం వివిధ మంత్రిత్వశాఖలు/ విభాగాలలో ఉన్న పథకాలను ఉపయోగించు కుంటుందని వ్యవసాయం,ఇతర రైతు సంక్షేమశాఖ చొరవను విజయవంతంగా అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంద న్నారు. గ్రామీణాభివృద్ధి సహకారం,ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు,పశు సంవర్ధక ఇతర పాడి పరిశ్రమ మత్స్య ఐసిఏఆర్, నీతి ఆయోగ్,నాబార్డ్ ఇతర రాష్ట్రాలు/యూటీలు వంటి అనుబంధ మంత్రిత్వ శాఖలు/విభాగాలతో సన్నిహిత సహకారంతో పనిచేస్తుందని ఎంపీ డీకే అరుణ తెలిపారు. అంతేకాకుండ కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒక ప్రత్యేక జాయిన్ డైరెక్టర్ ను నియమించిందని వ్యవసాయ రంగంలోని వివిధ రకాల 36 అంశాలకు సంబంధించి ఒక్కో అంశంపై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి కేంద్రానికి పంపించడం జరుగు తుందని,కేంద్రం నియమించిన జాయింట్ డైరెక్టర్ వాటిని పర్యవేక్షిస్తా రని ఆమె తెలిపారు.జిల్లాలో వ్యవ సాయ ఉత్పత్తుల రైతుసంఘాలను ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ రుణాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ..ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కింద మన నారాయణపేట ఎంపిక కావడం ఈప్రాంత అభివృద్ధికి నాంది అన్నారు.ఈ పథకం ముఖ్యలక్ష్యాలు..వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం,పంట వైవిధ్య



కరణ ఇతర పంట తీవ్రత పెరుగుదల,స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంట కోత తర్వాత నిల్వ విలువ జోడింపును పెంచడం,నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం దీర్ఘకాలిక స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం అని తెలిపారు.2018 -19 నుంచి ఆస్పిరేషన్ బ్లాక్ కొనసా గుతోందని, 2021లో మన జిల్లాలో ని నర్వ మండలం,ఆ బ్లాక్ కింద ఎంపిక అయిందని,నీతి అయోగ్ ద్వారా రూ.2 కోట్ల నిధులు వచ్చాయని ఆమె తెలిపారు.ప్రధాన మంత్రి ధన్ -ధాన్య కృషి యోజన పథకం లోని వందఆస్పిరేషన్ లలోవ్యవసాయం ఇతర రైతు సంక్షేమ శాఖకు సంబం ధించి 29 పథకాలు ఉంటాయన్నారు.వాటిలో వ్యవసాయ పరిశోధన ఇతర విద్య విభాగం,మత్స్య శాఖ,పశుసంవర్ధక ఇతర పాడిపరిశ్రమ శాఖ,సహకార మంత్రిత్వ శాఖ,జల వనరులు,నదీ అభివృద్ధి ఇతర గంగా పునరుజ్జీవనశాఖ,ఆహార ప్రాసె సింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ పథకాలు ఉంటాయని ఆమె తెలిపారు.పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని,జిల్లాలో ఈ పథకానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని, పథకం జిల్లాలో లాంచ్ అయిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవనశాఖ అధికారులు,బీజేపీ ముఖ్య నేతలు నాగురావు నామాజీ,రతంగ్ పాండ్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కారదర్శులు తిరుపతి,లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్,సిద్ధి వెంకట్ రాములు,బిజెపి నగర,మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,బిజెపి వివిధ మోర్చాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో సి.వి.ఆర్. భవన్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశం


**నారాయణపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ నారాయణస్వామి శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్,మండల,సీనియర్ నాయకులతో డిసీసీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..."సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని దాని ఆధారంగ కొత్త డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేయడం హాజరుగుతుందని తెలిపారు.జిల్లా స్థాయిలో స్థానిక నాయకులు,కార్యకర్తలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకొని ఈ నెల 22న ఏఐసీసీకి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.జిల్లాలో మూడు రోజులపాటు తాను ఉండి కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా సేకరిస్తానని తెలిపారు.ఈ డిసీసీ ఎన్నికల్లో అరుగురిని అభ్యర్థులు పోటీ చేయుటకు అవకాశం కల్పిస్తామని, గ్రామీణ ప్రాంతాల వరకు వెళ్లి ప్రతివర్గం కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తామని చెప్పారు.మహబూబ్ నగర్ నారాయణపేట జిల్లాలకు తాను ఏఐసీసీ ఇంచార్జిగా నియమించబడ్డానని వివరించారు రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వార ప్రజలసమస్యలను లోతుగా తెలుసుకొని పార్టీ బలపరిచే దిశగా నిర్ణయాత్మక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు.డీసీసీ




అధ్యక్షుల ఎంపికలో పారద ర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని ఎవరి అభిప్రాయం విస్మరించబడదని ఆయన హామీ ఇచ్చారు.రేపటి నుండి అధ్యక్ష పదవికి ఆశావహుల పేర్లు స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు.సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ...పార్టీ పునర్నిర్మాణ దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగని నారాయణ స్వామి పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలు,నాయకులకు తప్పకుండా పదవులు ఒక్కకాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు.రాష్ట్ర మత్స్య సహకారశాఖ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పని చేసే వారికి పదవులు అవే వస్తాయన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం కష్టపడ్డ అతి సామాన్య కుటుంబానికి చెందిన నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తింపునిచ్చి అతి చిన్న వయస్సులో రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి కట్టబెట్టరన్నారు.అందరం కలిసి కట్టుగాప్రతి గడప గడపకు కాంగ్రెస్ జెండాఎగేరే విధంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం మండల అధ్యక్షులు నరహరి వీరన్న ఆనంద్ గౌడ్ గణేష్,మాజీ మార్కె ట్ చైర్మన్,లు బండి.వేణుగోపాల్,సుధాకర్,సరఫ్ నాగరాజు విద్యా సాగర్,పోషల్ రాజేష్,రవీందర్ సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్,నాగేశ్వర్ రెడ్డి,గందే చంద్రకాంత్,మనోహర్ గౌడ్,కోట్ల మధుసూదన్ రెడ్డి,ప్రసన్న రెడ్డి,మహిమూద్ ఖురేషి, లిఖి రఘు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిసిసి అధ్యక్ష నియామక పరిశీలకురాలు అంజలి నిమ్బల్కర్ ఘన స్వాగతం



ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్11(సూర్యరేఖ)**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన డిసిసి అధ్యక్ష నియామకం కొరకు ఏఐసీసీ నియమించిన జిల్లా పరిశీలకురాలు అంజలి నిమ్బల్కర్ శనివారం జిల్లాకు విచ్చేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు.మేడ్చల్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి నియామకం కోసం ఆసక్తి కలిగిన వారి నుంచి బయోడేటాలను పరిశీలనకు తీసుకున్నారు. అనంతరం జిల్లా ముఖ్య నాయకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని అంజలి నిమ్బల్కర్ నిర్వహించారు.కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్లు,తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పి.విజయ రెడ్డి,మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్,మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలంగౌడ్,మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి బూపతి రెడ్డి ,టీపీసీసీ స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం,పీసరి మైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఆసక్తి కలిగేలా ఎస్‌జీఎఫ్ పోటీసులు





## రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

**రాజేంద్రనగర్,అక్టోబర్11(సూర్యరేఖ)** విద్యార్థి దశ నుంచే క్రీడల్లో ఆసక్తి కలిగించేలా ఎస్‌జీఎఫ్ స్థాయి టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు.69వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్స్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈవో జీహెచ్ఎం భూక్య శ్రీను నాయక్,ఆదర్శ విద్యాలయ చైర్మన్ శ్రవణ్ కుమార్,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి,జోనల్ స్థాయి కార్యదర్శి గాంగ్య నాయక్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 బాలురు బాలికలు,అండర్ 17 బాలురు,బాలికలు టోర్నమెంట్స్ తేది 9,10,11వ తేదీల్లో మూడు రోజులపాటు వాలీబాల్,కబడ్డీ,ఖోఖో జెడ్పీహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాలలో నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ టోర్నమెంట్స్ మొత్తం 210 టీంలు వివిధ క్రీడాలలో పాల్గొన్నారు.క్రీడలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను జోనల్ స్థాయికి ఎంపిక చేశారు.జోనల్ స్థాయి పోటీలు ఆదివారం నుండి శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ లో జరుగుతాయని జోనల్ కార్యదర్శి గాంగ్య నాయక్ తెలిపారు.ఈ ముగింపు కార్యక్రమానికి మండలంలోని వివిధ సంఘాల నాయకులు పీఆర్టీయూ అధ్యక్షులు కడుమూరి సుదర్శన్ ఎస్టీయూ అధ్యక్షులు కామిశెట్టి వెంకటయ్య యూటీఎఫ్ అధ్యక్షులు యాదగిరి ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు జనార్దన చారి పీడీలు జ్యోతి రంగారెడ్డి బాల స్వామిరెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో మహిళ దారుణ హత్య...

- వివరాలు సేకరిస్తున్న పోలీసులు....




**కొల్చారం,అక్టోబర్11(సూర్య రేఖ):** మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మెదక్ జిల్లా మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏడుపాయలలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం..ఏడుపాయల వెళ్లే దారి మొదటి బ్రిడ్జి దాటగానే ఒక మహిళపై దారుణం చోటుచేసుకుంది.మెదక్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళను గుర్తుతెలియని దుండగులు శుక్రవారం రాత్రి అత్యాచారానికి ఒడిగట్టారు.మహిళా చనిపోయిందనుకుని ఆమె చీరతో చెట్టు కట్టేసి దుండగులు వెళ్లిపోయారు. తెల్లవారుజామున అటువైపు చూసిన వారు సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న మెదక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.అత్యాచారానికి గురైన మహిళను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సంఘటనా స్థలానికి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్,మెదక్ రూరల్ సీఐ జార్జ్,కొల్చారం,పాపన్నపేట ఎస్సైలు అహ్మద్ మొయినుద్దీన్,శ్రీనివాస్ గౌడ్ లు సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు.

## నారాయణపేటలో గురుకులాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**నారాయణపేట,అక్టోబర్11(సూర్య రేఖ):** విజన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నారాయణపేట జిల్లా కేంద్రంలోని గురుకుల ఇతర కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కో ఆర్డినేటర్ రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 26 నాటికి నారాయణపేట జిల్లాను బాల్యవివాహ రహితం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.విజన్ సంస్థ ఇతర జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భారతదేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250 కి పైగా ఎన్ జీ వోలు ప్రభుత్వ,పోలీస్ ఇతరుల మద్దతుతో గత రెండేళ్లలో దాదాపు 4 లక్షల బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు.అలాగే గ్రామాలలో పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించొద్దని పూజారులు,పాస్టర్,ఇతరులకు సూచనలు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ స్టాఫ్ అశోక్ రమేష్ శైలజ స్వప్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆట కట్టించిన షీ టీమ్



**మంచిర్యాల టౌన్,అక్టోబర్11(సూర్యరేఖ)** మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్,మినీ బస్టాప్ ల వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న నలుగురు ఆకతాయిలను మంచిర్యాల షి టీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగిందని మంచిర్యాల షి టీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు. ఎవరైనా విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100,రామగుండం షీ టీం నెంబర్ 6303923700 ఫోన్ ద్వారా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చునని అన్నారు.

# ఓట్ల చోరీకి పాల్పడి కేంద్రంలో భాజపా మూడోసారి అధికారంలోకి వచ్చింది





**ఓట్ల చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి,అక్టోబర్11(సూర్యరేఖ)**దేశంలో పెద్ద ఎత్తున ఓట్ల చోరీకి పాల్పడి కేంద్రంలో భాజపా మూడోసారి అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర కార్మిక గనులు ఉపాధి శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో శనివారం ఓట్ చోరీ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ చోరీపై పూర్తి ఆధారాలతో వివరాలు బయట పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఓట్ చోరీ విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను తొలగించడమే కాకుండా బిజెపికి అనుకూలంగా ఉన్న చోట నూతన ఓటర్లను చేరుస్తూ ఓట్ చోరీ కి పాల్పడుతున్నారని,ఎన్నికల కమిషన్ భాజాపాకు అనుబంధ సంఘంలో పనిచేస్తుందని ఆయన విమర్శించారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టారని కోరారు. బ్యాలెట్ పద్ధతిన ఓటు హక్కు వినియోగించు కునేలా ఎన్నికల సంఘం కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు నాయకులు కార్యకర్తలు ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాలు చేసిన పత్రాలను మంత్రికి అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ లోని బొటానికల్ గార్డెన్ కు కొత్త కళ

**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,అక్టోబర్11(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్లోని సుమారు 46ఎకరాలలో నెలకొల్పిన బొటానికల్ గార్డెన్ గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంగా మారింది.గత 50 సంవత్సరాల క్రితం విశ్వవిద్యాలయంలో స్థాపించిన బొటానికల్ గార్డెన్ ఒకానొక సందర్భంలో ఎన్నో ప్రముఖ చలన చిత్రాలు తీయడానికి ఉపయోగపడింది. అంతేకాకుండా, ప్రముఖ నటులైన కమలహాసన్ సావిత్రి, వాణిశ్రీ,విజయశాంతి తదితరులు వివిధ చలనచిత్రాల షూటింగ్లలో పాల్గొన్న ఘనత ఈ బొటానికల్ గార్డెన్ కు ఉంది.అదే విధంగా, ఎంతోమంది పీజీ మరియు పీహెచ్డీ విద్యార్థులు మా శాస్త్రవేత్తలు ఎన్నో రకాలైన పరిశోధనలు చేయటానికి నిలయమైనది.అలాంటి చరిత్ర గల బొటానికల్ గార్డెన్ గత 15 నుంచి 20 సంవత్సరాల నుండి పూర్తి నిర్లక్ష్యానికి గురై మూసివేయబడి సందర్శకులకు,విద్యార్థులకు అందుబాటులో లేకుండా పోయింది.దీనిని గుర్తించిన ప్రస్తుత యూనివర్సిటీ యజమాన్యం గత సంవత్సర కాలం నుండి బొటానికల్ గార్డెన్ యొక్క పూర్వ వైభవాన్ని



పునరుద్ధరించడానికి నడుం బిగించింది.ఇందులో భాగంగా సెప్టెంబర్ 7,2025న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ బొటానికల్ గార్డెన్ నుండే వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే రోజు సుమారు మూడు ఎకరాలలో హెచ్ఎండిఏ సహకారంతో 1500 వివిధ రకాలైన అటవీ జాతి మొక్కలను నాటడం జరిగింది.దీనికి కొనసాగింపుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రముఖ పర్యావరణ పరిరక్షణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నిర్మాణ్తో పాటు,వివిధ కార్పొరేట్ సంస్థల సిఎస్సార్ గ్రాంట్ల సహకారంతో ఈ విశ్వవిద్యాలయంలోని బొటానికల్ గార్డెన్ తో పాటు ఇతర ఖాళీ ప్రదేశాలలో కూడా అటవీ మరియు సాంప్రదాయేతర పండ్ల మొక్కలను నాటించే కార్యక్రమం





విస్తృతంగా చేపట్టింది. దీనిలో భాగంగా శనివారంశనివారం బొటానికల్ గార్డెన్లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ అయిన ఆర్సిజియం సహకారంతో నిర్మాణ్ సంస్థ మరియు విశ్వవిద్యాలయం వివిధ ఔషధ మొక్కల వనం ఏర్పాటులో భాగంగా 10,000 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతితో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, వర్సిటీ ఉన్నతాధికారులు,ఆగ్రో ఫారెస్ట్రీ విభాగాధిపతి మరియు ఆర్సిజియం ప్రతినిధులు మనిదీప సుజిత మరియు నిర్మాణ్ సంస్థ నుండి మయూర్ తిరుపతి పాల్గొన్నారు.విశ్వవిద్యాలయం సిబ్బంది విద్యార్థులు మరియు ఆర్సిజియం వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# మందమర్రి రైల్వే స్టేషన్ లో రైళ్ళు నిలపాలని మంత్రికి వినతి

**లెదర్ పార్కు సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయకుమార్**

**మందమర్రి,అక్టోబర్11(సూర్యరేఖ)** మందమర్రి రైల్వే స్టేషన్ లో పలు రైళ్ళను నిలిపి పట్టణ ప్రయాణికులకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించాలని లెదర్ పార్కు సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయకుమార్ కోరారు.ఈ మేరకు పట్టణ పర్యటనకు వచ్చిన రాష్ట్ర కార్మిక గనులు ఉపాధి శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామికి శనివారం వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టణ రైల్వే స్టేషన్లో రామగిరి, సింగరేణి కాగజ్ నగర్ -సికింద్రాబాద్ మధ్య నడిచే కాగజ్ నగర్ ఎక్స్ప్రెస్ రైళ్లకు పట్టణ రైల్వే స్టేషన్ లో నిలపాలని కోరారు.పట్టణంలో రైళ్ల హాల్టింగ్ లేకపోవడం వల్ల ప్రజలు బెల్లంపల్లి మంచిర్యాలకు వెళ్లి ప్రయాణం చేయాల్సి వస్తుందని,అంతే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే పట్టణ మార్కెట్ లోని ఆర్టీసీ బస్టాండ్ కు బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి వయా బిజోన్ మీదుగా మందమర్రి మార్కెట్ కు అక్కడి నుండి సండ్రోన్ పల్లి సారంగపల్లి తుర్కపల్లి,ఆదిల్ పేట్, పొన్నారం గుడిపల్లి జెండా వెంకటాపూర్ ల మీదుగా కాస్నూర్ వరకు తిరిగి మందమర్రి మార్కెట్ కు వచ్చి బి జోన్ మీదుగా మంచిర్యాల చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని అంతే కాకుండా మందమర్రి మార్కెట్, సారంగ పల్లి ఆదిల్ పేట,జెండా వెంకటాపూర్,శ్రావణ్ పల్లి మామిడిగట్టు,అవడం వరకు కొన్ని ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు.బస్సు సౌకర్యం కల్పించడం మూలంగా గ్రామీణులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు.పట్టణంలోని లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి బిల్డింగ్ మరమ్మతులు చేసి రంగులు వేయించాలని నూతన బిల్డింగ్ నిర్మాణం చేయించాలని



హైదరాబాద్ గచ్చిబౌలి హెడ్ ఆఫీస్ లో బూట్లు కుట్టే వందల మిషన్లు వృధాగా పడి ఉన్నాయని 40 మిషన్లు ఏర్పాటు చేస్తే సుమారు 400 మందికి ఉపాధి దొరుకుతుందని స్కూల్ బూట్లు, లేడీస్ బ్యాగ్స్,పర్సులు బెల్టులు,స్కూల్ బ్యాగ్స్ తయారు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన వస్తువులను ఆర్డర్ ఇప్పించడం ద్వారా వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## గాంధీ అవార్డు గ్రహీత కు సన్మానం..



**ఆదిలాబాద్ జిల్లా,అక్టోబర్11(సూర్యరేఖ)** జన్నారం మండలంలోని మంచిర్యాల జిల్లా జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ షబ్బీర్ పాషను శనివారం జన్నారం మండల కేంద్రంలోని బంజారా సేవా సమితి అధ్యక్షుడు బద్రీనాథ్ పూలమాలలతో సాలువ కప్పి సన్మానించారు. మంచిర్యాల జిల్లాలోని జనయిత్రి ఫౌండేషన్ ద్వారా పలు గ్రామాలలో సేవా కార్యక్రమాలు,స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను షబ్బీర్ పాషను గాంధీ స్ఫూర్తి అవార్డుతో సత్కరించబడ్డారని ఆయన తెలిపారు.జనయేత్రి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు సేవలు అందించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మెషిన్,మాజీ ఎంపిటిసి రియాజుద్దీన్ మైనార్టీ ఈద్గా కమిటీ అధ్యక్షులు రజాక్,షేక్ ఫంక్షన్ హాల్ యజమాని సయ్యద్,పసివుల్లా,తదితరులు పాల్గొన్నారు.

## 15.60 క్వింటాళ్ల పి డి ఎస్ రైస్ పట్టి వేత

**ధన్వాడ ఎస్సై- 2 సురేష్**



**నారాయణపేట,అక్టోబర్11(సూర్య రేఖ):** అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న క్రమంలో ధన్వాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.వివరాల ప్రకారం..స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించారు.నర్వ మండలంలో పలు గ్రామాల్లో పిడిఎస్ రైస్ సేకరించి కర్ణాటక తీసుకెళుతున్న బొలేరో డ్రైవర్ నరేందర్ తండ్రి శాంతన్న,తిరుమలాయ పల్లి గ్రామం మదనాపురం ఓనర్ బాలరాజు శ్రీరామ్ నగర్ కాలనీ,మక్తల్ 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డిటి పంచనామా అనంతరం డ్రైవర్,ఓనర్లలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఎస్సై -2 సురేష్ తెలిపారు.ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన రవాణా చేసిన ఇతరులకు అమ్మిన అట్టివ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## రామగుండంలో ఎయిర్పోర్ట్ స్థాపించే వరకు నా పోరాటం ఆగదు

**ఎయిర్పోర్ట్ కల నిజం దిశగా మరో అడుగు**
**పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల,అక్టోబర్11 (సూర్యరేఖ)** రామగుండంలో ఎయిర్పోర్ట్ స్థాపించే వరకు నా పోరాటం ఆగదని గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం శనివారం అధికారికంగా రూ. 40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) కు ప్రీ-ఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించిందని ఇది రామగుండం ఎయిర్పోర్ట్ స్థాపన దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా రోడ్లు భవనాల శాఖ (టిఆర్ బి) ఈ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్కు చెందిన అంతర్గాం మండలంలో 591 ఎకరాల భూమి పై గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుందని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలు కోరుకున్న రామగుండం ఎయిర్పోర్ట్ కల ఇప్పుడు సాకారం అవుతోందని,ఈ ఎయిర్పోర్ట్ ద్వారా మన పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు సింగరేణి సిబ్బందికి,విద్యార్థులకు,వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని,హైదరాబాద్కి గంటల కొద్దీ ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుందని అన్నారు.ఇది మన పెద్దపల్లి పార్లమెంట్ ప్రాంతానికి నూతన ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను తెస్తుందని అన్నారు.అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ప్రీ-ఫిజిబిలిటీ స్టడీ పూర్తయిన తరువాత, సెంటర్ ఫిజిబిలిటీ స్టడీ చేపడుతుందని తెలిపారు. పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదం మద్దతుతో ఈ కలను నిజం చేసే వరకు తాను అహర్నిశలు కృషి చేస్తానని,రామగుండంలో ఎయిర్పోర్ట్ స్థాపన వరకు నా పోరాటం ఆగదని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు అంజాదుల్లా ఖాన్ క్షమాపణ చెప్పాలి





- మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్.....

**కొల్చారం,అక్టోబర్11(సూర్య రేఖ):**మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఎంఐఎం అనుబంధ సంస్థ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ క్షమాపణ చెప్పాలని,పవిత్ర ఏడుపాయల పుణ్యక్షేత్ర ఆవరణలో అన్యమతస్తులు వ్యాపారం చేసుకోకుండా ఉద్యమాలు చేపడతామని బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆవరణలో పాపన్నపేట మండల బిజెపి అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ నెల ఐదో తేదీన ఏడుపాయలలో ఇరువ్యాపార కుటుంబాల మధ్యలో జరిగిన ఘర్షణలో మరణించిన మహబూబ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఎంఐఎం అనుబంధ సంస్థ మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,కాంగ్రెస్ ఎమ్మెల్యేను పొగుడుతూ బిజెపి ఎంపీపై విషం కక్కారన్నారు.ఎంపీగా రఘునందన్ రావు గెలిచిన తర్వాతనే మతకల్లోలాలు మెదక్లో హెచ్చుమీరాయని అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.బిజెపి మండల శాఖ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధి వద్ద పాత్రికేయుల సమావేశంలో అంజాదుల్లా ఖాన్ కు హెచ్చరిక జారీ చేశారు. పాపన్నపేట పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేశారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ.. మతసామరస్యంతో ఉన్న పల్లెల పైన ముస్లిం ఆర్గనైజేషన్ తమ విషపు పడగా విప్పడం జరిగిందని,బాధిత కుటుంబాన్ని పరామర్శించడం తప్పులేదు కానీ ఆ ముసుగులో బిజెపి నాయకులపై ఈ రకమైన వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా మతకల్లోలాలను పల్లెటూర్లలో కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని వారు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ఈ వ్యాఖ్యలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.హిందూ ధర్మం సనాతన ధర్మం ఇలవేల్పు వనదుర్గా మాత సన్నిధిలో ఇకమీదట ఇతర మతాలకు సంబంధించిన వ్యక్తులు గాని,సంస్థలు గాని ఎట్టి పరిస్థితుల్లో వ్యాపార సంబంధిత కార్యకలాపాలు జరగకుండా నిషేధించాలని ఎండోమెంట్ శాఖకు బిజెపి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చారు.అతి త్వరలో ఈ విషయంపై స్పందించి అన్యమతస్తులను ఏడుపాయల నుండి పంపించకపోతే హిందూ సంఘాలు,బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు.తర్వాత జరిగే పరిణామాలకు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షులు బండ్ల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి,మెదక్ జిల్లా నాయకులు,పాపన్నపేట మండల కమిటీ నాయకులు,కొల్చారం మండల కమిటీ అధ్యక్షుడు పంతులు హరీష్ పటేల్ పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆద్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం



**మంచిర్యాల,అక్టోబర్11(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నాయకులను,అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా నాయకులు గాజుల ముఖేష్ గౌడ్,అమిరిశెట్టి రాజుకుమార్,పల్లి రాకేష్,ఆకుల అశోక్ వర్ధన్ లు మాట్లాడుతూ. వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ మృతికి కారకులైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను,వారి ఒత్తిడిలకు తలొగ్గి అక్రమంగా కేసు నమోదు చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తాను చేయని తప్పుకు అక్రమంగా తనపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని మానసిక క్షోభకు గురై మధుకర్ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాడులు అక్రమ కేసులు ప్రతిపక్ష పార్టీలపై నమోదు చేయడం జరుగుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.ఏటా మధుకర్ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వహించి వారి కుటుంబానికి అండగా నిలిచి వారి ఆత్మహత్యకు కారకులైన టువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను తక్షణమే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని వారు డిమాండ్ చేశారు.గతంలో మంచిర్యాల నియోజకవర్గంలో కూడా ఇలాంటి దాడులకు పాల్పడితే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారం శాశ్వతం కాదని అధికార మదంతో అధికారమే శాశ్వతం అనే భ్రమలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని పేర్కొన్నారు.ఏటా మధుకర్ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని వారి మృతికి కారకులైన వారిని శిక్షించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు గొర్రె చక్రవర్తి శ్రీరాంపూర్ జోన అధ్యక్షులు సత్రం రమేష్ హాజీపూర్ మండల అధ్యక్షులు స్వామి రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

ధన్వాడ ఎస్సై-2 సురేష్



**ధన్వాడ,అక్టోబర్11(సూర్యరేఖ)** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా నర్వ మండలంలో పలు గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించి కర్ణాటకకు తరలిస్తున్నారు.తిరుమలాయపల్లి గ్రామం మదనా పురంకి చెందిన బొలెరో డ్రైవర్ నరేందర్,బొలెరో యాజమిని బాలరాజు 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని పంచనామా అనంతరం డ్రైవర్, ఓనర్లలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ధన్వాడ ఎస్సై -2 సురేష్ తెలిపారు.ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన,రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## భర్త దీర్ఘాయుష్షు,శ్రేయస్సు కోసం కర్వా చౌత్

సతీష్ బాడ్ల



**నాంపల్లి,అక్టోబర్11 (సూర్యరేఖ)** జియా గూడ డివిజన్ వాల్మీకి నగర్‌లో గల భార తీయజనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతి నిధి సతీష్ బాడ్ల సతీ మణి రేఖ బాడ్ల కార్తీక మాసం కృష్ణ పక్షచతుర్థిని పురస్కరించుకొని కర్వా చౌత్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ బాడ్ల మాట్లాడుతూ.. హిందూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పండుగ, తెలుగు రాష్ట్రాల్లో కర్వా చౌత్ ను అట్ల తదియ పండుగతో పోలుస్తారని రెండు పండుగల ఉద్దేశం కూడా భర్త ఆరోగ్యం,దీర్ఘాయుష్షు కోసం గృహిణి ఉపవాసం ఉంటూ సాయంత్రం చంద్రుణ్ణి దర్శించి,భర్త చేతుల మీదుగా ఉపవాసాన్ని ముగించడం ఈ పండుగలో ప్రధాన ఉద్దేశమని అన్నారు.

## జిల్లాల పీసీసీ కోఆర్డినేటర్ గా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్11 (సూర్యరేఖ):** ములుగు జయ శంకర్ భూపాలపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు పీసీసీ కోఆర్డినేటర్ గా నియమానికి అభ్యర్థించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిలకు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ బాధ్యతను అప్పగించినందుకు వమ్ము చేయకుండా కృషి చేస్తానని,నా కొత్త బాధ్యతల్లో కూడా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను,ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లో బలంగా చాటి చెప్తున్నానని వివరించారు.

## వైద్యం కోసం వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..

చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**చేగుంట,అక్టోబర్,11(సూర్యరేఖ)** పల్లె దావఖానలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మండలంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పరిశీలించారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు దావఖానలో గల ఓపి రిజిస్టర్ తనిఖీ చేసి తెలుసుకున్నారు.ప్రతిరోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా లేకపోతే అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.గత నెలలో పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని కాన్పులయ్యాయో అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలలి

**ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని వినతి..**



**ధన్వాడ,అక్టోబర్11(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ముందు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అప్పటి తెలంగాణ పిసిసి అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నెలలోపు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ నాయకులను పిలిచి పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కార రూపం దాల్చలేదు.కనుక ఇప్పటికైనా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తురు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటి తారీకు నాడు వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న జిల్లా ప్రభుత్వ సెక్టోరియల్ అధికారుల, జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది,మండలంలోని ఎంఆర్సి లో పనిచేస్తున్న సిబ్బంది,మరియు పాఠశాలలలో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకు నేటి వరకు వేతనాలు రాలేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇప్పటికైనా వేతనాలు చెల్లించి ప్రతినెల 1వ తారీఖు వేతనాలు చెల్లించాలని కోరడమైనది.తెలంగాణలోని సమగ్ర శిక్షలో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత లేక మరణించిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడడం జరిగింది. ప్రమాదానికి గురైన ఉద్యోగులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులు ఆర్థిక సమస్యలలో కొట్టుమిట్టాడుతున్నారు. కనుక రూ. 50 లక్షలుఎక్స్ గ్రేషియా మరియు రూ.50 లక్షలు బీమా సౌకర్యం,హెల్త్ కార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రికి కోరడమైనది.ఈ కార్యక్రమంలో నీరటి రాఘవేందర్ నాయుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు,కుమ్మరి వెంకట్రాములు సమగ్ర శిక్ష జిల్లా నాయకులు ఎండి సలీం సమగ్ర శిక్ష జిల్లా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకం జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయం ప్రారంభం

### ఉద్యాన పంటల ఉత్పత్తి ఇప్పటికే 350 మిలియన్ టన్నులకు చేరింది..

### రైతులు కూరగాయల వంటి ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి..

### ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి





**ములుగు,అక్టోబర్11(సూర్యరేఖ)** శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం,సిద్దిపేట జిల్లా,ములుగులోని అధికారిక పరిపాలన కార్యాలయంలో విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థులు మరియు స్థానిక రైతుల సమక్షంలో శనివారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభమైన ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకం జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయం, పూసా న్యూఢిల్లీలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి తన ప్రసంగంలో మాట్లాడుతూ... ఉద్యాన పంటల ఉత్పత్తి ఇప్పటికే 350 మిలియన్ టన్నులకు చేరిందని ఇది సాధారణ వ్యవసాయం కంటే ఎక్కువ అని రైతులకు ఆయన వివరించారు. రైతులను అవకాడో,కూరగాయల వంటి ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని మరియు మామిడి పండ్లలో బ్యాకింగ్ వంటి పద్ధతులను పాటించి సహజ వ్యవసాయం చేయాలని,ఉద్యాన పంటల ద్వారా రైతులు ఎక్కువ ఉత్పత్తి,ఉత్పాదకతల ద్వారా లాభదాయకం పొందుతారని ఈ సందర్భం గా ఆయన తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి మంచి పథకాలను మరియు రాయితీల ను వినియోగించుకొని రైతులు లాభాల దిశలో ఉండాలని ఆయన తెలిపారుఅనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తన ప్రసంగంలో మాట్లాడుతూ...వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి 100 జిల్లాలను ఈ పథకం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 2025లో అందుబాటు లోకి వస్తాయని,ఈ పథకం కింద 1.7 కోట్ల మంది రైతులు,ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు.పీఎం-కిసాన్ పీఎంఎఫ్బీ వై,పీఎంకే ఎస్వై వంటి 36 వ్యవసాయ పథకాలను ఈ పథకం ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చామని ఆయన వివరించారు.ఈ (పీఎండీడీకేవై) పథకం వార్షిక బడ్జెట్ రూ.24కోట్లు, 2025-26 నుంచి 2030-31 వరకు ఆరు సంవత్సరాలకు మొత్తం రూ.1.44 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అమలు జరిగేలా జిల్లా స్థాయిలో జిల్లా ధన్-ధాన్య సమితిలను ఏర్పాటు చేశారు.ఈ సమితులకు జిల్లా కలెక్టర్ నేతృత్వం వహిస్తారు. సాగునీరు,నిల్వ సౌకర్యాలు రుణాలు,శిక్షణ మరియు ఆధునిక సాంకేతిక మద్దతును అందించడం ద్వారా గ్రామీణ సమాజాలను బలోపేతం చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం..అదనపు వివరాలకు రైతులు స్థానిక వ్యవసాయ కేంద్రాలను లేదా ప్రభుత్వ వెబ్సైట్లను సంప్రదించవచ్చు. అనంతరం రైతులు ఉద్యాన శాస్త్రవేత్తలతో వివిధ అంశాలపై చర్చలు జరపడం జరిగింది.అందులో భాగంగా కరివేపాకు, మునగ వంటి ఇతర పంటలను కూడా ఇతర పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారి డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ మరియు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ టి.సురేష్ కుమార్,డాక్టర్ ఎస్.మల్లేష్ సింధుజ డాక్టర్ జి.సతీష్ రైతులు విద్యార్థులు బోధన బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13వ తేదీ ఉదయం 6గంటల నుండి 36గంటల నీటి సరఫరా బంద్







**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 11(సూర్యరేఖ)** కొండాపూర్ నుండి గోడకొండల వరకు ఉన్న ఫేజ్-3 యొక్క 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్లో లీకేజీ మరమ్మత్తు మరియు పాత ఎయిర్ వాల్వ్లు టీలు,గేట్ వాల్వ్లు బటర్ఫ్లై వాల్వ్లు మరియు చెక్ వాల్వ్లను మరమ్మతులు,భర్తీ చేయడానికి వీలుగా 13వ తేదీ సోమవారం ఉదయం 6గంటల నుండి 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సీవరేజ్ బోర్డు ప్రకటనాలో పేర్కొంది.కొండాపూర్ నుండి గోడకొండల వరకు ఉన్న ఫేజ్-3 రిజర్వాయర్ల క్రింద ప్రాంతాలలో నీటి సరఫరా అందుబాటులో ఉండదని ఈ క్రింది ప్రాంతాలైన గచ్చిబౌలి కొండాపూర్ మాదాపూర్ అయ్యప్ప సొసైటీ కావూరి హిల్స్ ప్రశాషన్ నగర్ ఫిలింనగర్ జూబ్లీహిల్స్, టోలిచౌకి మెహదీపట్నం గోల్కొండ లంగర్ హౌజ్ కార్వాన్ దుర్గానగర్ బుద్వేల్ సులేమాన్ నగర్ కిస్మత్పూర్ గంధంగూడ శాస్త్రిపురం శంషాబాద్ ,సాహెబ్ నగర్ ఆటోనగర్ నాగోల్ ఉప్పల్ వనస్థలిపురం దేవేంద్రనగర్ స్నేహపురి రాంపల్లి చెంగిచెర్ల మల్లికార్జుననగర్ పెద్దంబర్పేట్ వీటి పరిసర ప్రాంతాలల్లో 36 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

## సెలవులు పాటించని ప్రైవేటు పాఠశాలలు.

**ప్రవేట్ పాఠశాలలపై ఆగ్రహించిన ఏబీవీపీ.**




**నారాయణపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండల కేంద్రంలో అధికారికంగా రెండవ శనివారం సెలవు ఉన్నప్పటికీ పలు ప్రవేటు పాఠశాలలు తరగతులు నిర్వహించడంపై మరికల్ మండల ఏబీవీపీ నాయకుడు బన్నీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బన్నీ విలేకరులతో మాట్లాడుతూ... సెలవు రోజు ప్రైవేటుపాఠశాలలు కొనసాగిస్తున్న సందర్భంగా ఏబీ వీపీ నాయకుల ఆధ్వర్యంలో బంద్ చేయడం జరిగిందని తెలిపారు.నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల మళ్లీ ఇలాగే కొనసాగితే తగుచర్యలు తప్పవని పాఠశాలల యాజమాన్యానికి బన్నీ హెచ్చరిక చేశారు.

## మంచిర్యాల నూతన కోర్టు భవన భూమి పూజలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు..



**బెల్లంపల్లిఅక్టోబర్11 (సూర్యరేఖ)** మంచిర్యాల నూతన కోర్టు భవన భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన పోర్ట్ఫోలియో జడ్జి బి.నగేష్ను బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అడ్వకేట్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తరఫున నూతన కోర్టు భవనాన్ని ప్రారంభించాలనీ,అదనంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలనీ మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శివకుమార్, జనరల్ సెక్రటరీ రవికుమార్,వైస్ ప్రెసిడెంట్ అనిల్, సునీల్,లైబ్రేరియన్ నల్లుల సంగీత,బాడీ మెంబర్స్, సీనియర్ మరియు జూనియర్ అడ్వకేట్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**రాజన్నసిరిసిల్ల జిల్లా,అక్టోబర్11(సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ మండలం శాత్రజ్ పల్లె గ్రామములో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్ అంజయ్య మాట్లాడుతూ... విద్య ద్వారానే బాలికలు,ఏదైనా సాధించవచ్చని,సమాజాన్ని కూడా మార్చవచ్చాని అన్నారు.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ కే.లావణ్య, వైస్. ప్రిన్సిపాల్ సుమలత,ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ స్వప్న,కౌన్సిల్ సభ్యులు జి.స్వప్న జి.రజినీ,సఖి టీం అడ్మిన్ మమత రాణి,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జి. స్రవంతి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చర్చి లిఫ్ట్ గుంతలో పడి ఓ వ్యక్తి దుర్మరణం..



**రాజేంద్రనగర్,అక్టోబర్11(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు రెండవ అంతస్టు నుంచి లిఫ్ట్ గుంత లో పడి ఓవ్యక్తి మరణించాడు.ఈ సంఘటన శనివారం రాత్రి బుద్వేల్ కిష్టమ్మ గుట్టలోని న్యూ జెరుషలేం చర్చిలో చోటుచేకుంది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మహబూబ్ నగర్ కు చెందిన మిట్ట నర్సింహ్మా (47) బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బుద్వేల్ లో చర్చిలో హెల్పర్ గా పనిచేస్తూ చర్చిలోని రెండో అంతస్తులో నివాసం ఉంటున్నాడు.శనివారం న్యూ జెరుషలేం చర్చిలో రెండో అంతస్తు నుంచి లిఫ్ట్ లో క్రిందికి రావాలనుకున్నాడు.లిఫ్ట్ పైకి రాకముందే డోర్ తీశాడు. కాలులోపలకి పెట్టి లిఫ్ట్ క్రిందిభాగంలో పడిపోయాడు.ఈ ప్రమాదంలో మిట్ట నర్సింహ్మా అక్కడిక్కడే మృతి చెందాడు.కేసు నమోదు చేసి రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఒకే నెలలో మూడు సినిమాలు

## కృతిశెట్టి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చేనా?

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.



## ఫన్నీగా 'కె ర్యాంప్' ట్రైలర్

కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన సినిమా 'కె ర్యాంప్'. దీపావళి కానుకగా ఈ నెల 18న థియేటర్లలోకి మూవీ రానుంది. ఇప్పటికే ప్రమోషన్లలో టీమ్ బిజీగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇది ఫన్నీగా ఉంటూనే ఆకట్టుకునేలా ఉంది. టీజర్ విడుదలైనప్పుడు లిప్ కిస్సులు, బూతుల గురించి కాస్త నెగిటివిటీ వచ్చింది. దీంతో ఈసారి ట్రైలర్?లో ఆ డోస్ తగ్గించినట్లే కనిపించారు. రెండు మూడు చోట్ల మాత్రం కిస్సులు, డబుల్ మీనింగ్ బూతులు వినిపించాయి. ట్రైలర్ బట్టి చూస్తే.. కుమార్ అనే కుర్రాడికి తండ్రి మాత్రమే ఉంటాడు. దీంతో అల్లరిచిల్లరగా తిరుగుతూ మందు తాగుతూ బతికేస్తుంటాడు. అయితే చదువుకునేందుకు కేరళలోని కొచ్చి వెళ్తాడు. అక్కడ ఓ అమ్మాయిని చూసి ఇష్టపడతాడు. ఇబ్బంది పెట్టి మరీ ఆమె తనని ప్రేమించేలా చేస్తాడు. కుమారే అనుకుంటే ఆమెకు సైకలాజికల్ ప్రాబమ్స్ ఉంటాయి. దీంతో తిక్కతిక్కగా ప్రవరిస్తుంది. చివరకు ఈ జంట ఒక్కటైందా లేదా అనేది స్టోరీలా అనిపిస్తుంది. చాన్నాళ్లుగా కిరణ్ అబ్బవరం సినిమాలు చేస్తున్నాడు. కానీ గతేడాది దీపావళికి రిలీజైన 'క' చిత్రం మాత్రమే హిట్ అయింది. ఈ ఏడాది మార్చిలో 'దిల్ రుబా' అనే మూవీతో వచ్చాడు. ఇది ఘోరంగా ఫ్లాప్ అయింది. దీంతో యూత్?ని టార్గెట్ చేసి 'కె ర్యాంప్' తీశాడు. మరి ఇది ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి? దీపావళికి దీనితో పాటు మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్ సినిమాలు కూడా రిలీజ్ కాబోతున్నాయి.

## డార్క్ చాక్లెట్ మూవీ.. పెద్దలకు మాత్రమే



రీసెంట్ టైంలో సినిమాల్లో వైల్డ్‌నెస్ పేరిట బూతుల్ని, బూతు సన్నివేశాల్ని అక్కడక్కడ ఉపయోగిస్తున్నారు. కొన్నింటికి సెన్సార్ కత్తెర వేస్తున్నప్పటికీ మరికొన్నిసార్లు మాత్రం మూవీకి 'ఏ' సర్టిఫికెట్ లాంటివి తెచ్చుకుని రిలీజ్ చేస్తున్నారు. వీటిని యూత్ చూస్తారు. ఫ్యామిలీ ఆడియెన్స్ కాస్త దూరంగానే ఉంటారు. సరే ఇదంతా పక్కనబెడితే రానా నిర్మాతగా 'డార్క్ చాక్లెట్' అనే మూవీ త్వరలో రాబోతుంది. దీని టీజర్ ఇప్పుడు రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే.. యజ్ఞ అనే హీరో, ఓ ముగ్గురు వ్యక్తుల(ఓ మహిళ, ఇద్దరు పురుషులు) మధ్య జరిగే కథే ఈ సినిమా స్టోరీలా అనిపిస్తుంది. అయితే టీజర్ బూతు సన్నివేశాలేం లేవు గానీ బూతు మాటలు మాత్రం కాస్త గట్టిగానే వినిపించాయి. అయితే వీటిని టీజర్ కోసమే పెట్టారా? నిజంగా మూవీలోనూ ఉంచుతారా అనేది చూడాలి? అయితే హీరో రానా నిర్మాతగా ఈ తరహా మూవీ వస్తుందని అస్సలు ఊహించలేదు. '35' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న విశ్వదేవ్ ఇందులో హీరో కాగా బిందుమాధవి హీరోయిన్. మరో ఇద్దరు కూడా తెలుగు నటులే. 'కిడ్స్ పక్కకెళ్లి ఆడుకోండి' ,'పాన్ మసాలా మూవీ', 'జానర్ అడగొద్దు' లాంటి క్యాప్షన్స్ చూస్తుంటే కాస్త ఆసక్తికరంగానే అనిపిస్తుంది. అలానే రిలీజ్ ఎప్పుడనేది కూడా అక్టోబరు 31, నవంబరు 14, డిసెంబరు 5 అని మూడు తేదీలు ప్రకటించి, మనల్నే ఎంచుకోమన్నట్లు చూపించారు. శశాంక్ శ్రీ వాస్తవ్య దర్శకుడు కాగా వివేక్ సాగర్ సంగీతమందించాడు. చూస్తుంటే ఇది పెద్దల కోసం మాత్రమే తీసిన సినిమాలా అనిపిస్తుంది.





## నేషనల్ క్రష్‌గా రష్మిక ఔట్.. ఇంటర్నేషనల్ క్రష్ గా మరో కన్నడ బ్యూటీ..!

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన మరో స్టార్ హీరోయిన్ ఇప్పుడు తన హవా చాటుతుంది. 'సప్త సాగరదాచె ఎల్లో' సినిమాతో పరిచయమై, 'కాంతార ఛాప్టర్ 1'లో కనకవతి పాత్రలో నటించిన రుక్మిణి వసంత్ ఇప్పుడు నేషనల్ స్థాయిని దాటి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయారు. 'కాంతార ఛాప్టర్ 1' బ్లాక్‌బస్టర్ విజయంతో ఆమె పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. హొంబాలే ఫిల్మ్స్ నిర్మించిన కాంతార చాప్టర్ 1 చిత్రం విడుదలైన వారం రోజుల్లోనే రూ. 500 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం సృష్టించింది. కన్నడ సినిమా రంగంలో ఇదొక అరుదైన రికార్డు. అద్భుతమైన కథ, దృశ్యకావ్యం లాంటి విజువల్స్‌తో పాటు, రుక్మిణి వసంత్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు 'నేషనల్ క్రష్'గా రష్మిక మందన్న పేరు వినిపిస్తుండగా, ఇప్పుడు ఆ స్థానం రుక్మిణికి చెందిందని నెటిజన్లు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇక ఆమెను కర్ణాటక క్రష్, కన్నడ క్రష్, ఇంటర్నేషనల్ క్రష్ అంటూ పిలుస్తున్నారు. రష్మిక మందన్నపై ఇటీవల కన్నడ ప్రేక్షకుల్లో కొంత వ్యతిరేకత నెలకొన్న సంగతి తెలిసిందే. అదే సమయంలో రుక్మిణి వసంత్ 'కాంతార 2' విజయంతో వెలుగులోకి రాగా ఆమెను రష్మికకు బదులుగా ప్రొజెక్ట్ చేస్తున్నారు. ఇక రష్మిక, విజయ్ దేవరకొండ ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నారన్న వార్తల నడుమ, ఆమె వెనుకబడతుందన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం రుక్మిణి వసంత్ తమిళ, కన్నడ సినిమాలతో బిజీగా ఉన్నారు. త్వరలోనే తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వనున్నట్టు సమాచారం. 'కాంతార 2 ' విజయంతో ఆమె కెరీర్‌లో కొత్త అధ్యాయం మొదలైందనడంలో సందేహమే లేదు. ఇక రష్మిక మందన్న స్థాయిని రుక్మిణి వసంత్ చేరతారా? లేక ఈ క్రేజ్ తాత్కాలికమా? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. కాగా రష్మిక మందన్నా క్రేజ్ ఇప్పుడు ఏమి తగ్గలేదు. ఆమెకి వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. చేసిన ప్రతి సినిమా కూడా మంచి విజయం సాధిస్తూనే ఉంది. మరి రష్మిక, రుక్మిణి ఫైట్‌లో గెలుపెవరిదో చూడాలి.

## పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న అరి

'పేపర్ బాయ్' లాంటి సున్నితమైన ప్రేమ కథతో అందరినీ మెప్పించిన దర్శకుడు 'అరి' అంటూ ఈ వారం ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. నిన్న (అక్టోబర్ 10) విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. మీడియా నుంచి సోషల్ మీడియా వరకు ఆడియెన్స్ నుంచి మౌత్ టాక్ ఇలా అన్నీ కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. ఈ వారం వచ్చిన చిత్రాలన్నింట్లోనూ అరి కాస్త ముందు వరుసలో ఉందని చెప్పుకోవచ్చు. అరికి మంచి ప్రశంసలు లభించడం, ఆదరణ దక్కుతుండటంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చినట్టుగా కనిపిస్తోంది. ఇక 'అరి' సక్సెస్ సాధించడంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం దర్శకుడు జయశంకర్‌ను అభినందించారు. ఏడేళ్ల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కిందని కొనియాడారు. అరి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అరి చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల్ని ఆకట్టుకుంటోంది. ఇక అరి చిత్రంలోని కథ, కథనం, ఇచ్చిన సందేశం ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది. 'అరి' చిత్రానికి అనూప్ రూబెన్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్ పరంగానూ మంచి పేరు వచ్చింది. మొత్తానికి అరితో దర్శకుడు జయశంకర్ ద్వితీయ విఘ్నం దాటినట్టుగా చెప్పుకోవచ్చు. అరి సినిమాలోని మాటలు, పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఓ ట్రాన్స్ లో డైరెక్టర్ జయశంకర్ సీన్ టు సీన్ తీసుకుంటూ వెళ్ళిపోయారని చూసిన ఆడియెన్స్ మెచ్చుకుంటున్నారు. ఈ చిత్రంలో వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ పాత్రలకు అందరూ కనెక్ట్ అవుతున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,